The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైద్రాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ ౬-౦-౦ అర్థ " " ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	GOLKONDA PATRIKA HYDERABAD, Dn., THURSDAY 21-6-1934 103765	ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౬ } శా.శ.౧౮౫౬ శ్రీ భావనామసం॥ జ్యేష్ఠ శు॥ ౬ గురువారము ౧౬-౬-౧౩౪౩ఫ. { సంచిక ౧౩

చిట్టిదోమ ప్రథమ పరిశ్రమ కథ

—

డాక్టర్ ఎస్ ఆర్ కె రెడ్డి ఎల్ ఎమ్ ఎస్ డి టి ఎమ్

—

కొన్నికోనాలవద్ద నొక గ్రామము గలదు. ఆ గ్రామమునకు గొప్పచెరువు కలదు. ఆ చెరువు స్పటికమువలె నిర్మలమై యుండెను. ఆ చెరువు వద్ద చిట్టిదోమ యను ఒక దోమ తన తల్లితో నివసించుచుండెను. ఆటలాడుచు మిక్కిలి ఆనందజీవనము గడుపుచుండెను. పిల్లలను బయటకు పోనీయక చీకటి మున్నగుచున్న సమయమున బయలుదేరి సూర్యరశ్మి ప్రవేశింపని దట్టమైన పొదను తమగృహముగా జేసి నివసించి జీవనము గడుపుచుండెను.

కొన్ని దినములు పోవగ నొక నాడు అనాథలీలమ్మ తన భర్తను తలచుకొని తన బిడ్డపై చూపుచు ఇట్లు చెప్పెను. మనో హరా! నా సంతానవర్గమును మాచితిరా, అవి పెద్దవైనవి కనుక తమంతట తామె సంతోషముతో ఆహారమునకై నిలువబడి యుడుచున్నవి" అనాథలీలమ్మగారు తమ పతివర్గము నందలి ప్రేమలేనిచేత భార్య చెప్పినమాటలు వినక చెట్టుకొనలేక అచిట్టిదోమ మిక్కిలి కుతూహలముతో నీటిలో పరుగిడుచున్న చిన్న చిన్న పురుగులను చూచుచు, "నేనుకూడ నొకప్పుడు నీవలె నుంటినా అమ్మగారు" అని అడిగెను. "అవును నీవు మాయింటి తండ్రిగారుకూడ ఇట్లే యుండిరి" అని తల్లిగారు చెప్పిరి. ఇప్పట్లో అనాథలీలమ్మగారికి నిదురపట్టుట చేత భార్యాప్రేమవిలాసపుమాటలు వినినవారులేరు.

"అమ్మగారు అమ్మగారు" అని మరల్మరల తల్లిని పిలుచుచు నీటియందు దృష్టియుంచిన అనాథలీలమ్మగారిని హెచ్చరించి యిట్లు పలికెను. ఇప్పుడుకూడ నా సోదరసోదరీమణులు వలెనె నేల నీటియందు మసలుండుట లేదు!

తల్లి, అనాథలీలమ్మగారిట్లు చెప్పిరి, "నా ప్రియపుత్రీ! నీవు ఇంకను తెలిసినదానవు కావు. చూచితివా నిన్నవయస్సులో పెద్దదానవు కనుక నీవు రెక్కలుగలదానవు. ఒక చోటినుండి మరొక చోటికి అవలీలగా రెక్కలసాయమున ఎగిరిపోగలవు. అందుచే ఎన్నటికి భూమి చెట్టువంటివి సలములు ఆధారమైనవి."

"ఆహా! నిట్లు జీవించుటకన్న నీటిలో హాయిగా నీత గొట్టుచు దొరికినదితినుచు జీవించుట మంచిది" అని చిట్టిదోమ పలికెను.

తల్లి తన ప్రియపుత్రి నేరక నిట్లనెను: "అమ్మాయి నీవుఇప్పుడు ఎగురగలవు గనుక నీకు ప్రేరేపకరమైన కార్యములు కలవు. నేను నేటి రాత్రి సమీపమునవున్న గ్రామమునకు తీసుకవెళ్లెదను. వారియు వచ్చట దోమలెట్లు జీవించగలవో, ఎన్ని ఆనందములు కలవో నీవే తెలుసుకొనెదవు గాక."

తల్లిగారి ప్రస్తావనకు మిక్కిలి సంతసించి ఆ చిట్టిదోమ నిట్లనెను, "అమ్మా! ఇప్పుడేమనము వెళ్లకూడదా?"

"లేదు నా ప్రియపుత్రి, చీకటి అగువరకు నిలిచెదము. రాత్రియంతయు జాగారము చేయవలయును గనుక నిప్పుడు నిద్రపొమ్ము" అని తల్లి బుజ్జగించెను.

చిట్టిదోమ నొక ఆకురాపున దాగినది. అధికఉల్లాసము కలుగుటచేతను ఏ వాంఛాయువినోదములో ఏవిధమైన సుఖములో, ఏవింతవినోదములో తాను నాటిరాత్రి చూచునని తహతహ పడుచుండుటచే నిదుర నెంతకును రాలేదు. తనుపడ్డ దాని జీవయుత్పత్తి తల్లి బోధించిన ప్రకారముగా స్మరణకు వచ్చినది. అది ఎట్టి యప్రథమున చిన్నగ్రుడ్డుగా యుండుట యును నది నీటిపై తేలుటయు కొన్ని దినములతరువాత నదిపగిలి చిన్న పురుగుగా మారుటయు మరికొన్ని దినములతరువాత తాను నాడు నీటిలో చూచిన ప్రకారము అతివినోదముగా పరుగిడుచున్న పురుగులుగానుండుటయు అటుతరువాత పెద్దశిరమునుధరించి జాలముచ చెంగట్లు చేయుటయు మరికొన్ని దినములతరువాత నదిపగిలి నా చిట్టిదోమ రూపమును దాల్చి తన పైకప్పుపై కూర్చొని తనయొక్క అందమైన చిన్న నిరెక్కలు ఉండుట తెలుసుకొనుటయు వాటిమూలమున నొకచోటినుండి మరొకచోటికి క్రొత్తకాలములో అనాయాసముగా పోగల ముంతమార్పుల చెందుట విచిత్రముగా దోచినది. ఈ మార్పులు దానికి యేమాత్రము జ్ఞాపకములేవు. అహా! మూడువారములలో ప్రకృతి ఇంతమార్పులు కలుగజేసినదని మితిలేని సంతోషముతో పట్టుచుండెను. అవును ఎవరు మూడువారములలో ఇన్ని నేర్చినారో, ఏమున్నదో మరి యుంచగలరు! ఇట్లు తలపోయుచుండగా చిట్టిదోమకు క్రొత్తగా నిద్రపట్టెను. కొంతసేపటికి తల్లి మేల్కొలిపి, "అమ్మాయి, చిట్టిదోమా నాఎంటరమ్మ నీకు ప్రపంచము చూపెదను, నీవు ఆనందించదవ్వును" అని పలికెను.

చిట్టిదోమ ఆతురతతో కన్నులు నలుపుకొనుచు తల్లిగారితో నిట్లనెను: "నాయనగారుకూడ వత్తురా? నేనుపోయి వేచుకొనెదనా" అని అడిగెను.

"నాచిట్టిపాప! అమ్మాయి! నాయనగారు పనికిమాలినవారు మనతో సహా రెప్పుడును భుజింపరు యొక్క దుసువెవరిగాని కావలె అందుకే నాయనగారినే ప వవసరముమలేదు. వారింటిచ్చటనే వదలి వెళ్లెదము. గమ్ము పాపా!"

ఇట్లు తల్లిపిల్లలు మాటాడుకొనుచుండగా చిట్టిదోమ తనను రెక్కలు విప్పి తల్లితోపాటు గాలిలో ఎగిరిపోవుచుండెను. ఏమియుప్పుడు చిట్టిదోమ చెందలికొంత మత్తుగా వెళ్లిపోయినది. కొంతదూరము పోగా కొద్దిదూరమే పోయినది. ఇట్లు కొంతదూరము పోగా నొక గ్రామము సమీపించినది. అప్పుడు అనాథలీలమ్మగారు మునుపటివలె చక్కగా వెళ్లినట్లు కంకణపట్టికిర్ల ద్వారి నపోవుచుండెను. అట్లే చిట్టిదోమ చేయబోగా దానికి భయము వచ్చినట్లై తల్లిని అనుసరించెను. మరియు తల్లితో నిట్లనెను: "అమ్మా, నిలువుము. ఇక నేను ఎగురలేను. నా రెక్కలు నొప్పి పెట్టుచున్నవి." అంతటనో తల్లి యిట్లు ధైర్యముగ చెప్పెను: "ఆ సమీపమునవున్న గోడపై కొంతకాలము కూర్చుందము." అందుమీద నేను బయలు దేరగా ఇచ్చట చెప్పెదను. "ఆ గోడపై వాలి ఇట్లు అలసటతీర్చుకొనుచున్న సమయమున గుండెలు అదురునట్లు పెద్దశబ్దము దోమ సమీపమునుండి వినబడెను." చిట్టిదోమ అదిరిపడి తల్లిని పలుకరించెను: "అమ్మా చూచితివా ఆ చప్పుడేమిటో? శాకరము మనబంధువులే నా?"

తల్లిపకపక నవ్వుచు గట్టిగ గాలి పీల్చి ఇట్లు విస్పష్ట జవాబుచెప్పెను: "అవును ఒక దూరపుబంధువు మాత్రమే. కాని మనకుటుంబములోనిది కాదు. మనము మలేరియాదోమలము. అదిగో చలిజ్వరపుదోమలము. అది సాధారణముగ దోమ. అమ్మా దానివైపు బాగుగా చూడు, ఎంతవికారముగాను లావుగానున్నదో. అదిగో ఆ గోడపై కూర్చుండుచున్నది, దాని కిమనకువలె దేహముయొక్క వెనుకటి భాగము గోడకుండిలే వలేచుకొని సమీపములోనే యున్నది."

"అమ్మా! అవివిచిత్రమైన చప్పుడు చేసెను. అట్లు నేను చేయలేను" అని చిట్టిదోమ చెప్పెను.

"ప్రియపుత్రీ మనకుటుంబములో అంతగట్టిగా మాట్లాడరు. అట్లు మాట్లాడుటకూడ తప్పు. ఏలయన చప్పుడువిని జనులు మనలను చంపుటకుగాని, పట్టుటకుగాని ప్రయత్నించుదురు" అని తల్లిపలికెను.

తల్లి ఇంతచెప్పినప్పటికిని ఆచిట్టిదోమ నట్టి శబ్దమును చేయుటకే ప్రయత్నించుచుండెను. కాని నిష్ప్రయోజనమాయెను. "అంగూరపండ్లు అందకున్న చేదుగాయున్నట్లు" నా చిట్టిదోమ నిశ్శబ్దముగా నుండుటయే మంచిదిగా నెంచినది. ఇంతట్లో నొకవిధమైన ధ్వని వినవచ్చుటచే అదరిపడి తల్లిగారిని అచప్పుడేమిటమ్మా యని యడిగెను.

"ఓ! అదియా మనుసిషిజాతిలో కొందరు పండుకొని యున్నప్పుడు వివిధములగా గురకలు కొట్టుదురు. అదిగో ఏదిగువన నొకవృద్ధకాయుడు నేలపై పండుకొని యున్నాడు చూడుము" అని తల్లిపలికెను.

"ప్రియపుత్రీ నీకు ఆకలి అగుచున్నదా" అని తల్లియడిగెను.

"అవును నాకు చాలదప్పి అగుచున్నది" అని చిట్టిపలికెను.

"అట్లైనచో మిక్కిలిరుచిగల పదార్థమును పొందగల ఉపాయమును చెప్పెదను వినుము. నాతోకూడ నెమ్మదిగా నిద్రపడుచున్న వాని చేతిపై వ్రాలుము. అటునిటుగంతులు వేయవలదు సుమా. లేనిచో వానిని నిద్రనుండి మేలుకొలిపెదవు. అతడొక చేతిదెబ్బతో మనలను తుదముట్టించును" అని తల్లిపలికెను.

చిట్టిదోమ వణుకుచు, "ఓ అమ్మాయి! నన్ను వాడు చంపునేమో నేనెట్లు చేయుదును! దైవకృప వలన నతడు లేవకూడదు" అనిపలుకుచు తల్లిబిడ్డలిద్దరును వానిచేతిపై వ్రాలిరి.

"అమ్మా, నా ప్రియపుత్రీ. జాగ్రత్తగా నీతొండముగాటి పదునుగల బల్లెమును వాని చర్మముక్రింద జొప్పునట్లు పొడిచి పీల్చుము" అని తల్లిపలికెను.

తల్లి చెప్పినప్రకారము ఆచిట్టిదోమ పొడిచి వానిరక్తము మధురముగా నుండుటచేత తెగత్రాగి తేకబలిసెను.

ఇంతలో వామనుడను ఏచిట్టిదోమ రక్తము పీల్చుట వలన చేయిక కలవరము అందుచేత తల్లి చిట్టిదోమను తొందరపెట్టి తప్పించుకొనుమార్గము యున్నట్టునుండి వెళ్లుటయేయని చెప్పెను. వరిగి సమీపమునవున్న గోడపై కూర్చుండిరి.

"చూచితివా! పాపము. అమనుజుడిట్లు తనచేతిని గోకికొనుచున్నాడో నీవు వానిరక్తము త్రాగుచున్నప్పుడు ఒక విషబిందువును వానిదేహమునందు వదలితివి కనుక వానికి దురదపుట్టుచున్నది. సహింపజాలక" అని తల్లి వమారకుచెప్పెను.

"అమ్మా ఎంతవిచిత్రము, ఎంతచోద్యము. తిరిగిచేయుమనా" అని చిట్టిదోమ పలికెను.

"అలాగే" అని తల్లిపలికెను. "కాని యతడు మేలుకొనియున్నాడు. వీనినికరిచి రక్తము పీల్చిన మనలను చంపును. కనుక మరొకచోటునకు పోవుదము, రమ్మా" తల్లిమాటవిని చిట్టిదోమ మేలుకొనియున్న వానిని కరచుటతప్పని పాఠము నేర్చుకొన్నది.

ఇట్లు వీరు మరొకగృహమును ప్రవేశించగా నచ్చట వసారాలో నొకముసలి ఆమె పడుకొనియుండెను. ఆమె ముఖముపై వ్రాలబోగా ఒక విచిత్రమైన ఎన్నడును వినవినవను ధ్వని వినవచ్చినది. ఆ ముసలిది చలిచలియని వణకుచు బాధపడుచుండెను. అదివినిచూచి చిట్టిదోమ తల్లిని కారణమడిగెను.

"అమ్మా! ఆచప్పుడా! కొందరు మనుష్యులు చలిజ్వరము ప్రారంభించునపుడు అట్లు తొందరచేయుదురు. పండ్లు పటపట కొట్టుకొందురు. దేహమంతయు ఊపివేయుదురు. ఇంటిలోనున్న గొంగళ్ళన్నియు పైనకప్పుమని బాధించుదురు. తదుపరి జ్వరము పొడచూపును. ఇందులకే మనజాతివారిని నిందించెదరు. ఏలయన మనయొక్క కాటువలననే ఆ చలిజ్వరక్రిములు వారిదేహమునందు జొచ్చును. తదుపరి వ్యాధికలుగజేయును. అందుచేతనే మనలను గర్భశత్రువులుగా చూచెదరు. మనకదంతయు యేమిచింతకాని ఇందుమూలమున త్రాగు రక్తము పలుచబడుటచే రుచింపదు. అందుచే మరొకరిని కరచి పొట్టనింపుకొనవలయును" అని తల్లిపలికెను.

"అమ్మా, బాగుగా చెప్పితిరి. అదిగో చూడు సమీపములోనె గృహమున్నది. అందులో తప్పక నొకరైనను యుందురు" అని చిట్టిదోమ పలికెను.

తల్లి అదివిని, "పాప, ఆయింటికి పలుమార్లు వెళ్లియుంటిని. గృహస్థుడు మనకు భయపడి తనపడకపై నొక తెల్లని జాలిగుడ్డ (దోమతెర) వ్రేలాడించును. అందుచేత మనము వానిరక్తము పీల్చలేము. దానినికూడ నీకుచూపించెదను. అటుపైమనము మరొకస్థలమునకు వెళ్లుదము. ఇంతియేకాక నీళ్లుగల గోల్లలో పట్టినూనె (కిరోసినునూనె) వేసిగాని విషపదార్థములు ప్యారిస్ గ్రీను వేసిగాని వెనకలు మనవారిని రెక్కలురాకముందే చంపుదురు. అట్లుచేయుటచే నేను కొంతకుటుంబమును పోగొట్టుకొన్నాను." అని తల్లిచెప్పెను. అదివిని చిట్టిదోమ సహింపజాలక "మనుష్యులు మనలను నచ్చనేనచ్చరు ఇంకనేమైనచేయుదురా అమ్మా!"

ఇంతలో ఇరువురును మరొకగృహమును చేరిరి. అచ్చటయొక చక్కనియువతి పరుండెను. ఇల్లంతయు నొకవిధమగు సువాసనచే నిండియుండెను. దోమలకు ఊపిరియాడుటలేదు. ఇదిగమనించి చిట్టిదోమ ఇదియేమివింత యని తల్లినడిగెను.

"తెల్లనిజాలిగుడ్డ దోమతెరపడకపై వేసికొని ఆరోగ్యముగనిన మనుష్యునివలె నదికూడ నొకవిధమగు అత్తరుతైలములు బాంబుగానూనె మున్నగునవి ఒడలువకురాచుకొని మనలను వారిరక్తము ముట్టనీయరు. అందుచేమనము నిచ్చటనుండి వెళ్లుదము" అని తల్లిపలికెను.

ఇరువురును మరొకస్థలమునకు పోవుచుండగా నాచిట్టిదోమ "అమ్మమరేమి వింతలుకలవో తెలియపరచరా?" యని యడిగెను. "క్రొత్తకాలములోనే అన్నియు విశదమగునని" తల్లి పలికెను. ఇట్లు యిరువురును ఒకానొక నూతనగృహము ప్రవేశించిరి. అందులో వెలుతురును ప్రసరించుటచేత విసనకఱ్ఱ వీచుటచే దివ్యమైనచల్లని గాలి వానినోడలుపై వీచుటచేతను, దోమలు వానిరక్తముపీల్చుటకు వీలులేకపోయెను. అందుచేతను లను చంపుటకు నదికూడనొకవిధమని తల్లి తెలియపరచెను.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

జాబులు

నవరాత్రోత్సవ విధివిధి!

మ. రా. రా. శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి — అయ్యా,

[illegible]

ఇట్లు,
హైందవ శ్రేయోభిలాషి,
కల్లూరి బుచ్చన్న
తాలూకా, జిల్లా నిజామాబాదు

శ్రీ మున్నూరుకాపుసంఘము, గొల్లకిడికి వారి పక్షమునుండి అజ్ఞాతవాసి కొసగిన ప్రత్యుత్తరము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

వైశ్యులలో దశరాత్రాశౌచము

[illegible]

[illegible]

ఇట్లు
[illegible]

సామానులు పోగొట్టుకొంటిని;

మ. రా. రా. శ్రీ, గోలకొండ పత్రికాధిపతిగారికి — అయ్యా,

[illegible]

సామానుల వివరము

1 [illegible] 1600 [illegible] 1౫ [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

కె. వి. [illegible] గద్వాల

జిల్లా వార్తలు

అనుమానమునకు తావు

సంగారెడ్డి ఆనకట్టయను పేర పిలువబడు మంజీరానది ఆనకట్టయందొక గండి కొంతకాల పూర్వము పడియుండెను. దీనిని నిర్మించుటకు ౨౫ వేల రూప్యములు ప్రభుత్వమువారిచే సంగీకరింపబడి నిర్మాణ కార్యక్రమము జరుగుచుండెను కాని యిపుడు యితరచోట్లగూడ గండ్లు పడెనని వినుటకు ఆశ్చర్యమగుచున్నది. ఈయానకట్ట నిర్మాణమునకు మూడులక్షలరూప్యముల కధికముగా వ్యయపరుపబడెను. ప్రజానామాన్యమందీ విషయమున వింతవింత వదంతులు ప్రబలియున్నవి. నిర్మాణకార్యములు హీనస్థితినయి యున్నవని చెప్పబడుచున్నది.

రయ్యత్

జాతరలో జూదము

వాంకిడి [illegible]

పేప్కారి యిలాకాలోని మదునూరునందు జాతరజరిగెను. పోలీసు, స్కౌటువారి సదుపాయములు ప్రశంసార్హములై యుండెను. కాని జాతరయందు జూదము విశేషముగా జరుగుచుండెను సుమారు వలువది వేలవరకు జూదమాడబడెనని తెలియుచున్నది.

రయ్యత్

సిద్దిపేటలో స్ఫోటకము

సిద్దిపేట [illegible]

సిద్దిపేటయందు మశూచికవ్యాధి వ్యాపించి యున్నది. జనుల మూర్ఖ్యమువలన టీకాలుతీసికొనుటలేదు ఈకారణమువలన మరణసంఖ్య హెచ్చుకాగలదు ఈసంవత్సరము బాలురు అగ్నిప్రమాదములవలన విశేషముగా మరణించిరి.

రయ్యత్

డివిజనప్సరుకు క్రొత్తఅధికారము

నిర్మల్ డివిజనుయొక్క ప్రత్యేక పరిస్థితులవలనను, రైతుల సదుపాయముకొఱకును, జిల్లా నూబేదారి యభిప్రాయప్రకారము నిర్మల్ డివిజను అప్సరుకు డివిజను సరహద్దులోపల అబ్కారి శాఖయందు జిల్లాయధికారములొసంగబడెను

రయ్యత్

రహస్యముగా సారాచేయుట

నాందేడునందు పైనేరముచేసిన లంబాడి లంగా అనువానికి ౪ నెలల ఖైదుశిక్ష ౩౦ రూపాయిల జరిమానాశిక్ష విధింపబడినది ఇదే జిల్లాలోని మరియొక గ్రామమున యిద్దరు లంబాడీలు ఇదేనేరమునకై నొక్కొక్కటి ౫౦-౫౦ రూపాయిలు జుర్మానా అనుభవించిరి.

రైలుక్రింద స్త్రీచావు

ఖాజీపేటలో కాలిపోయిన బొగ్గును ఎత్తుకపోవుచుండగా ఒకస్త్రీపైనుండి రైలుపోయినందున ఆమె రెండుకాళ్లు తెగిపోయెను లాలాగూడ వైద్యశాలకు తీసికొని వచ్చుచుండగా దారిలో చనిపోయినది పోలీసు విచారణమీద "అకస్మికపుచావు" అని నిర్ధారణజరిగెను.

౧౪౫ సెక్షను క్రింద గ్రంథాలయములో హరికథా కాలక్షేపములకు అనుమతి

సింగరేణికాలరీయన్సు ది 16_6_34

ఈగ్రామమున సుమారు పదిహేను దినములనుండి కవులూరి వాస్తవ్యులగు శ్రీమాన్ నరసింహ దాసుగారిచే హరికథా కాలక్షేపములు జరుగుచుండెను. ఇచ్చటి శ్రీ సీతారామాంజనేయ హిందూ వర్తక గ్రంథాలయములోకూడ హరికథా కాలక్షేపము చేయించినమొదల భక్తి ముక్తి మార్గంబులకు ప్రధమసోపానంబగు హరికథాశ్రవణజ్ఞానంబున జ్ఞానోదయంబు కలిగి తద్వారా నూతనోత్తేజంబు కలుగుట కవకాశము లభించునని కొందరు సభ్యులు కోరగా జిల్లాకలెక్టరుగారి ఆజ్ఞప్రకారము ది 9 తేదిన స్థానికాధికారియగు తహశీలుదారుగారిని హరికథకు అనుజ్ఞయివ్వవలసినదని కోరిరి. అందుపైన నగర రక్షభటోద్యోగియగు సర్కిలు యినస్పెక్టరుగారి అభిప్రాయము బొంది ప్రస్తుతము ౧౪౫ సెక్షను అమలులోనున్నది కావున జాగ్రతగనుసయొక్క సందర్భములో యేవిషయమైనను చర్చించకూడదని గ్రంథాలయ కార్యదర్శిగారివల్ల స్వంతజామీను (ముచ్చలుకా) గైకొని హరికథకు అనుమతి నొసంగినట్లు తెలియుచున్నది. ఈనెల ది ౧౧ తేది సోమవారము రాత్రి ౮ం ౯ లంచి గ్రంథాలయములో శ్రీమాన్ నరసింహదాసుగారివల్ల "పాదుకా పట్టాభిషేకము" హరికథామూలమున చెప్పబడినది. దాసుగారు శ్రీరాముని పితృభక్తి సత్యవాక్పరిపాలనమునకై వనముల కేగుట, భరతుని సోదరప్రేమ మొదలగునీతులను, రామాయణకథకుగల అంతరార్ధములను బహిరర్ధములను మిగులవిపులముగా బోధించి సభికుల నానందాబ్ధి నోలలాడించిరి. శ్రీయుత పువ్వుల వెంకట నారాయణగారి ఫిడేలు వాద్యమున్ను, శ్రీయుత రాధాకృష్ణరాజుగారి మృదంగ వాద్యము, మిగులమెచ్చదగినవి సభకు సుమారు ౨౫౦ మంది స్త్రీ పురుషులరుదెంచిరి రెండవదినము 12 తేది మంగళవారము సాయంత్రం ౮ం 6 నుంచి గ్రంథాలయములో పైవారివల్ల "హరిశ్చంద్ర" హరికథా కాలక్షేపము జరుపబడి సభికుల మరియొకమారు ఆనందమున ముంచిరి.

నీరులేక పశువుల చావులు

ఇచట యెండవేడిమి చాలా తీక్షముగానున్నది. మృగశిరా ప్రవేశమునకై జనులు యెదిరిచూచుచుండ మృగశిరప్రవేశించి తొమ్మిదిరోజులైనను వర్షముయొక్క జాడ గానరాకున్నది పశువులు మేతకొరకును, నీటికొరకును, హాహాకారము లొనర్చుచున్నవి. ఇచ్చటి పరిసర గ్రామములందు కొన్నిచోట్ల నీరులభించక కొన్ని పశువులు చనిపోవునట్లు తెలియుచున్నది.

హరిజన పాఠశాల స్థాపన

(ఒకవిలేఖరి)

కొణింది ౧౨_౬_౩౪

నిజాం రాష్ట్రాంతర్గతమగు ఖమ్మంమెట్టు తాలూకాలోని పెదమండువ గ్రామమునందీ సంవత్సర విజయ వైశాఖ ఒ॥ ౧౩ లు శనివారము [ది ౯_౬_౩౪] నాడు హరిజనసేవా తత్పరులగు శ్రీయుత అయితరాజు జీడికంటి రామారావుగారి ప్రయత్నము వలన, ఆగ్రామ హరిజనుల విద్యాభివృద్ధికై ప్రత్యేకముగ హరిజన వాటికలో పాఠశాల స్థాపింపబడినది. హరిజనులగు శ్రీ సుండ్రు రంగయ్యగారు వారికిగల తమసజాతీయాభిమానముతో ఉపాధ్యాయులుగనుండి పనిచేయుచున్నారు. ప్రస్తుత మిరువదిమంది పిల్లలతో ప్రారంభింపబడినది పరిస్థితినిబట్టి యీపాఠశాలయిందు చాలయభివృద్ధినొందగల సూచనలు గాన్పించుచున్నవి నిజాము ఆంధ్రకేంద్ర సంఘమువారును, హరిజనసేవా సంఘముల వారును ఈప్రతిష్ఠాపనమునకు తోడ్పడుదురని యాశించుచున్నాము.

నరసింహ సప్తాహము

[ఒకవిలేఖరి]

[illegible], నల్లగొండ జిల్లా [illegible] —

[illegible] తాలూకాలో చేరిన [illegible] గ్రామములోని నరసింహస్వామి దేవాలయములో [illegible] కృష్ణశాస్త్రిగారు గతసంవత్సరవలె యీసగనే సప్తాహ మహోత్సవము జరుపగలరు.

చిఱుతపులి మనుష్యునిపై దూకుట

[illegible] ప్రాణాపాయము

ఈ [illegible] తారీఖున [illegible] గ్రామం (మధిర తాలూకా వరంగల్ జిల్లా) లో [illegible] వీరాయను మాదిగవాడు ఉదరపోషణ గొరకు అడవిచీకటిగడ్డి కోయునిమిత్తము వెళ్లి నాగుబుడ్డున మొదలిడి కోయుచుండెను. ఆవ్రక్కన కోరిందపొదలో చిఱుతపులి పిల్లలనీనియుండెను. చీపురుగడ్డికోతకదలిక చిఱుతపులి వీనుల బడుటతోనే అది విశ్రాంతిచెంది తనపిల్లలకు అపాయము జరుగునేమోయని వీరాయమీద దుముకను కాని సాహసముచాలక తిరిగిదుమికి వెళ్ళను వీరాయకు అపాయమేమియు జరుగలేదు. కుడిభుజము వీపునకు పంజాదెబ్బ తగిలెను. మని షి అపాయము నుండి తప్పి క్షేమముగానే యున్నాడు.

[illegible] సహాకారసంఘము

[illegible]

'జయస్తంభ' ముంతగుడి

శాసన గ్రంథము

[illegible]

[illegible] మహోత్సవము

[illegible] శ్రీయుత గోవిందరావు [illegible]

[illegible]

మౌల్వి [illegible] సాహెబుగారు

శ్రీయుత గోవిందరావు దేశపాండ్యాగారు

[వరంగల్ [illegible]]

మౌల్వి [illegible] సాహెబుగారు

[illegible]

„ [illegible] గారు ఎం. ఏ.

[ఉస్మానియా [illegible] కాలేజి]

„ [illegible] సాహెబు గారు

[తెలుగు హార్సలీ [illegible]]

„ [illegible] సాహెబు గారు

[ఉస్మానియా కాలేజి వరంగల్]

శ్రీయుత [illegible] రామమూర్తి పంతులుగారు

[తెలుగు హార్సలీ [illegible]] బి. ఏ. ఎల్. టి.

„ [illegible] నారాయణరావుగారు

[ఎస్. ఇ. ఎస్. ఆఫీసు]

„ ఆర్. సుబ్రహ్మణ్య అయ్యరుగారు [బి. టి.]

[ఉస్మానియా కాలేజి వరంగల్]

„ [illegible] శాస్త్రిగారు

„ [illegible] సీతారామ శర్మగారు

„ [illegible] గారు బి. ఏ.

„ శ్రీనివాసరావుగారు [ఒకట్సైజు ఎస్. ఎం. ఎస్. ఆఫీసు]

„ [illegible] అప్పయ్య శాస్త్రిగారు

[చీఫ్ [illegible] హైదరాబాదు [illegible]]

[illegible] సుబ్రహ్మణ్యంగారు బి. ఏ.

[స్టేట్ ఆఫ్ ఇండియా సెక్రటరీ]

[illegible]

తరువాత శ్రీ [illegible] అప్పయ్యశాస్త్రిగారు [illegible]

[illegible]

ఇట్లు
మండలిపక్షమున.

వధూవరాశీర్వచన పద్య పంచకములు

[శ్రీ సీతారామాంజనేయ హిందూపర్ర్షక గ్రంథాలయాధ్యక్షులగు మ రా శ్రీ [illegible] గారి ద్వితీయ కుమార్తె చి సౌ [illegible] వివాహ [illegible] సందర్భమున [illegible] గ్రంథాలయపక్షమున చదివినది]

[illegible]

[illegible]

సీతారామాంజనేయ హిందూపర్ర్షక గ్రంథాలయపక్షమున

[illegible]

అపూర్వావకాశము! ఆనందదాయకము!!

ఆంధ్రభాషను ఆంధ్రులు పోషింపక

మరెవ్వరు పోషింతురు!!!

లఘు, టీకా, తీకా సహిత

శ్రీమదాంధ్ర మహాభారతము

ఒక్కొక్క సంపుటము పదుకొండులగాలు మాత్రమే

౧౮ పర్వములు ౧౮ సంపుటములుగా వచ్చును. శాంతిపర్వమునుండి నాలుగు సంపుటములు తయారులోనున్నవి మాసమునకు రెండు వేల చందాదారులకు సప్లై చేయబడుచున్నవి. నైజాము రాష్ట్రములో ప్రతిపట్టణమందును మంచి కమీషన్‌పై పనిచేయు ఏజంట్లు కావలెను.

వివరములకు:—

మేనేజింగ్ డైరక్టరు.
ఆంధ్రగ్రంథమండలి లిమిటెడ్.
మారీసుపేట, తెనాలి.

స్థానిక వార్తలు

రాజసభలో ప్రభువర్యులు

మ. ఘ. వ. నిజాము ప్రభువర్యులు ౯ అనుర్ధానునాటి ఈ దయమున సభాభవనములో ఏకబోధ సభకు వేంచేసిరి

పై తారీఖునవే మరియొక మీలాదు సామూహము అవర మ్మానాలలో జరిగియుండెను. అచ్చటికి ప్రభువుగారు విజయము చేసి గుండిరి ... ప్రభువుగారికి ఆయురారోగ్యైశ్వర్యములు కలుగునట్లుగ ప్రార్థింపబడెను

మరణము

నవాబు సదారతుజంగు బహాదరు ౫ దినముల జ్వరము తరువాత ౧ రబ్బీ అవ్వలు నాడు చనిపోయెను. ఈయన జాగీరుదారేకాక అరబ్బీ ఫారసీ భాషలలో మంచి విద్వాంసుడుగా ఉండెను

ఈతనేర్పు

యున్ టి నాయుడుగారు విద్యార్థి రాఘవరెడ్డి అనువారు సుబ్బరావుగారు జగన్నాథముగారితో హుసేనుసాగర ముచెరువువంటి తమ సామర్థ్యమును ఈతకొట్టి ప్రదర్శించిరి

రాజసభలు

మహమ్మదీయ మతబోధక సభల విరివిగా నగరమున జరుగుచున్నవి

హైదరాబాదుదొంగ అలహాబాదులో దొరకుట

గోపికిషన్ అనువాడు అలహాబాదులో పట్టుపడెను. ఇతనివద్ద ఇదివరకు దొరకినదికాక ఇంకను ౧౨ తులముల బంగారము దొరకినది. ఇంతకుపూర్వము మనపోలీసువారు అమీను అలహాబాదులో ౯ నూర్ల రూపాయల వెలగల నగల పట్టుకొనియుండెను

రాకపోకలు

నార్మను వాకరుగారు

వైద్యశాఖయొక్క నాజముఆయిన ఈయన ఎండకాలమున బయటకువెళ్లియుండెను. చల్లపడినదిగనుక ౧౦ అమర్దాదునాడు తిరిగివచ్చెను

సర్కారువారి మహమ్మదీయ మతబోధకుడు సయ్యదుమహా అమదలి సా॥ వాజ [మతబోధ] సభకై మద్రాసు వెళ్లెను

దేరుహాజిరి (ఆలస్యముగావచ్చుట) కిమాఫీ

అత్యాతు (జాగీరు, ఇనాము, మఖ్తా మొదలయిన) మొకద్దమాలో మలాఖాతులసినవారు ఆలస్యముగా హాజరైనయెడల అట్టి గైరుహాజిరి ౧౦ ఏండ్లవరకు అయినచో అత్యాతు నాజము సాహెబుగారు తన అధికారమువల్ల మాపుచేయవచ్చునని ప్రభుత్వమువారు అనుజయిచ్చిరి

ప్రభువుగారు పురానాయమునకు వెళ్లుట

౮ అమర్దాదునాడు సాయంత్రము ౬ గంటలకు మ. ఘ. వ. నిజాము ప్రభువుగారు పురానాయమునకు విజయముచేసిరి

ఉస్మానియా గ్రాడ్యుయేట్లసంఘము

ఈసంఘమువారి రాయబారము నవాబ్ హైదర్ నవాజ్ జంగు, నవాబు మెహదియార్ జంగ బహద్దరుగారి వద్దకు పంపబడెను. మెట్రిక్యులేషను నక్షలో మాతృభాషతగగతియుంచుకవచేతేనవారికూడ కాలేజిలో ... బడవలయునని వినుపైపుంర వారలకు ప్రార్థించిరి

బాలకల ఉన్నతపాఠశాల విరాళములు

(విశేషము)

౧ శ్రీమతి శివకరకు పద్మావతిబాయిగారు పాఠశాలలోని గ్రంథాలయమునకు ౫౦ విలువగల గ్రంథములను దానముచేసిరి. వీరి విద్యాభిమానము ప్రశంసనీయము

౨ శ్రీయుత సుగ్నాల వేంకటేశముగారు (మదిరాజ సంఘము), తమ మనుమరాలి వివాహసందర్భమున పాఠశాలకు ౫ రూపాయల విరాళము దయచేసిరి. వీరు కనీసనగరము జిల్లాలోనివారు. వీరి విద్యాభిమానమునకు

౩ శ్రీయుత మాణిక్యం గారు (యాదవసంఘము) పాఠశాలకు ౨౫ రూపాయల విరాళము దయచేసి తమ సత్త్రీ విద్యాభిమానమును ప్రకటించిరి

౪ కొల్లూరు వాస్తవ్యులు శ్రీయుత రంగారెడ్డిగారు తమచే వాగ్దానము చేయబడిన ౧౦ రూపాయల వార్షిక విరాళములో ౩౦ రూపాయలు పంపించితోస్పడిరి

౫ శ్రీసీతా రామచంద్రరావుగారు (మున్సిపాలిటీ చెత్త కోలు) వార్షికవిరాళముగా ౬౦ రూపాయిలు అయాచితముగా పంపించి తమకుగల విద్యాభిమానమును ప్రకటించిరి. ౪౦ టకొరకు తమ పుత్రుకొనర్న ము పేర ౨౫ రూపాయలనుగూడ వాగ్దత్తము చేసియున్నారు. నారకాల వీరభవనమునకు సమీపముననే ఉండుటవల్ల పాఠశాలాభివరములను వీరుస్వయముగా కనిపెట్టగలుగుచున్నారు

ఎక్సెల్సియర్ స్కూలు

పత్తార్‌గంజి నాక వద్ద

అనేక సంవత్సరములనుండి యీపాఠశాలలో మిడిల్ తరగతి వరకు బాలురకు విద్యనేర్పబడుచున్నది. ఈసంవత్సరము మిడిల్ పరీక్షలో చాలమంచి ఫలితములు కలిగినవి. అనేకవిద్యార్థులు పరీక్షలో నెగ్గినారు.

ఒకసంవత్సరమునుండి యీ పాఠశాలలో క్రొత్త యేర్పాటులుచేయబడినవి. ఆంధ్రవిద్యార్థులకొరకని ప్రత్యేకముగా మొదటితరగతినుండి మిడిల్ వరకు ఆంధ్రభాషలో విద్యనేర్పు ఏర్పాటు బాగుగా కావింపబడియున్నది. ఉర్దూ ఇంగ్లీషు సర్కారీ బళ్లలోవలె నేర్పింపబడుచున్నది. సైన్సు కుకావలసిన సామాను గూడ కొనినాము. పాఠశాలలో దినదినము విద్యార్థులసంఖ్య హెచ్చుగా నున్నది. నగరములోనుండు ఆంధ్రబాలురకు తమ మాతృభాషాద్వారా విద్యచెప్పించుచునేర్పాటులేదని యిదివరలో చాలమంది విచారపడుచుండిరి. యిప్పుడట్టిలోపము కలుగకుండ చేయబడినది. బాలుర తల్లిదండ్రులందరును నీవిషయమునుగమనించి తమబాలురను పైపాఠశాలకు పంపుదురని కోరుచున్నాము.

ఇట్లు

శ్రీరసాగరు బి. ఏ.
సు వ్రతాపరెడ్డి } కార్యదర్శులు.

పింగిలి జనార్దన రెడ్డిగారి స్మారక సభ

శుక్రవారము అమర్దాదు ౧౭వ తేది సాయంత్రము ౬ గంటలకు పింగిలి వెంకటరామారెడ్డి దేశముఖుగారి బంగ్లాలో కమిటీ మీటింగు జరుగును.

నూతన ఎన్నికలు, జరుగును. ఉపకారంవేతనములు కోరువారి దరఖాస్తుల తన్వీయా కాగలదు రావలచిన సకాలమునకు రాబ్రార్థితులు

ఇట్లు

సు. ప్రతాపరెడ్డి (కార్యదర్శి)

జాగీరుదార్లకు క్రొత్త అధికారము

ఈక్రింది జాగీరుదార్లకు తమ (గ్రామములలో లావారిస్ (వారసులు లేనట్టి) మాలును తీసికొనుటకు అధికారమును హుజరు ఆజంబహద్దరుగారు దయచేసినారు —

జాగీర్దారు	గ్రామములు
(౧) గులాం మహమ్మదుఖాన్ సా॥	పద్మహములా భోగవరం
జాగీర్దారు	
(౨) మ॥ ఫఖరుద్దీన్ సా॥	సాఖాత్, మెగలపాక
(౩) మహబూబు బేగంసా॥	శివారం భోనగిరి తా॥

(సాధారణముగా మనరాష్ట్రములో వారసులేకుండా ఉన్న ఆస్తికి యజమానులు సర్కారువారు. కొందరుకొందరు జాగీరుదార్లకు గారిగారి గ్రామములలో లావారిసీగా ఉన్నపక్షమున దానిని జాగీరుదారులు అనుభవించవచ్చునని మన ప్రభుత్వమువారు ప్రత్యేకముగా అజ్ఞయిచ్చిననేతప్ప వారికి అట్టిఆస్తి సంక్రమించను. ఈపద్ధతి బట్టియే పై జాగీరుదార్లకు ప్రభుత్వమువారు ఇట్టి అధికారము దయచేసినారు గో. ప. సం.)

మదరిసా నిజామియా

దీని ౬౦ సంవత్సరముల ఉత్సవము ౮ రబ్బిలవ్వలునాడు జరుగునని ప్రకటింపబడియుండెను. కొన్ని కారణముల వలన అది తుదిమాసమువరకు ఆపివేయబడినది

(ఈ పాఠశాల మహమ్మదీయులకు వారి మతవిద్య కర్పకొండ యుత్యాగులు నేర్పుటకై యేర్పడియున్నది. దీనిపైన మ. ఘ. ప్ర. గారికిని ప్రభుత్వమువారికిని అభిమానము మెండు. ఇదిచాల వృద్ధిమార్గమున నున్నది. దీనియందు మ॥ మత సంబంధమగు పరీక్షలు జరుగుచున్నవి. ఇట్టి పాఠశాల హిందూబాలుర కొరకుకూడ ఉండిన బాగుండెడిది

గో ప సం)

వక్తృత్వ పోటీపరీక్ష

సికింద్రాబాదులోని మిలాదున్నబి (మహమ్మదీయ) సంఘమువారు పోటీపరీక్ష ఏర్పరచినారు. ఇది ౧౬ రబ్బిలవ్వలునాడు జరుగును. అత్యుత్తమ వక్తృత్వమునకు బంగారుపతకము. విషయము „మహమ్మదీయుల క్షీణత, తన్నివారణము”

మోటారుడ్రైవరు దుర్మార్గము

గత బుధవారమునాడు ఖాజామియా అను మోటారు డ్రైవరును పోలీసువారు ఎంతో కష్టముమీద పట్టుకొనగలిగిరి. ఇటీవల ఒకనాటిరాత్రి అతడు మోటారు అతి నిర్లక్ష్యముగా నడపుచు ఒకనికి గాయము తగిలించెను. ఒకటాక్సీతో డీకొని దానిని ముక్కలుముక్కలగునట్లు పగులగొట్టెను. అఫలుగంజ కాలిబాటపైన కట్టను విరుగగొట్టెను. ముస్లింజంగువంతెనకడ్డ తీగెను తాకించెను. మొత్తముమీద ఈ మహాశయుడు పట్టుపడినాడు.

అనాథ విద్యార్థి గృహము

ఇది పేదవిద్యార్థుల విద్యా సౌకర్యములకొరకు సుల్తానుబజారులోనున్నది. దీని పాలకసంఘమునకు కార్యదర్శి కాశీనాథరావు వైద్యగారు [ఎం ఏ. ఎల్ ఎల్ బి] విద్యార్థులకు ఉచితముగ భోజనము, నివాసము, పుస్తకములు ఏర్పాటుకలదు. వీరు అందరుకలిసి వంటచేసికొనెదరు. శుక్రవారమునాడు జట్టులుగా నగరమునతిరిగి బిక్షమెత్తి బియ్యము తెచ్చెదరు. ఇచ్చటసుమారు ౨౦ మంది విద్యార్థులుకలరు. వీరిలో ఇటీవల [౭] గురు బి ఏ, ఇంటరుమిడియేటు, మెట్రిక్యులేషను పరీక్షలలోను, ౮ మంది బోర్డుమిడిలు పరీక్షలోను కడతేరిరని ప్రకటింపబడినది. ఈసంస్థను నిర్వహించుచు ౨౦ మంది పేదబాలురకు చందాలమూలమున విద్యాదానము చేయుచున్న పాలకసంఘమువారి సేవ ప్రశంసార్హము

ముందు భాయం

నవాబ్ రయీసుజంగు బహద్దరు అనువారు పరిశ్రామికశాఖలో కాలిన్సుగారి స్థానమున సెగటరీవాజము మోతమదుగా నున్నారు ఒక సంవత్సరము వరకు వీరి ప్రస్తుతోద్యోగము పొడిగింపబడినది. బాగుగా పనిచేసినట్లు రిపోర్టువచ్చిన మీదట ముస్తకిలు చేస్తామని మ. ఘ. వ. ప్రభువుగారు ఫర్మానుజారీచేసినారు!

రెండేండ్లనుండి బైటపడని ఘోర హంతకులు

నగలకై సానివాండ్రు చంపబడుట

కల్లు త్రాగించి చంపుట

శవములు భూమిలో దొరకుట

హైదరాబాదు, జూన్ ౧౬:—

రెండేండ్లు విచారణచేసినపిదప సీతయ్య, తుల్జారామ్ అనువార్లు బట్టలు కొనిపెట్టెదమని తీసికొనిపోయిన యిద్దరు బాలికలెవరైనది తెలిసినది. కుళ్ళిపోయిన వారిశవములు రావుజాని మేజస్ట్రేటగు అబ్దుల హమీదుఖాను గారివద్దకు పోలీసువారు కొనివచ్చిరి శవములు గుర్తుపట్టుటకు వీలులేనట్టి స్థితిలో నుండెను. ఈ శవములు పోలీసుస్టేషనులో ఒక గృహమునందు పాతిపెట్టబడియుండెను

౩ నెలల క్రిందట ఒక గోరా అను ఆడకత్తెయగు భోగము బాలికను మంచి చీరెలు కొనిపెట్టెదనని సీతయ్య తుల్జారాంలు, సాలెపులమునకు చెందినవారలు తమతో పిలుచుకొనిపోయి ఆమె తొడుగుకొనియున్న ఆభరణములన్నిటిని ఒలుచుకొని ఆమెను చంపివేసిరట. చాలకాలమునుండి సీతయ్య తుల్జారాములకును, గోరాకును పరస్పర సంబంధముండుటవలన ఆమె కొనిపోవునప్పుడు ఆమె బంధువులేమియు సందేహపడలేదు, తరువాత గోరా కనబడలేదు,

ఈ కేసులో పనిచేయుచున్న సి. ఐ. డి. ఇనస్పెక్టరగు ఫజల్ రసూలుఖానుకు ఇది జరుగుటకుముందు యశోదయను భోగము బాలికను వంటివిండ నగలుగలదానిని తీసుకొనిపోయిరనియు ఆమెయు మరల కనబడలేదనియు తెలియవచ్చెను యశోద బంధువులు కంప్లెయింటు చేయగా సీతయ్యను పిలిపించి యశోద యెక్కడ యున్నదని ప్రశ్నింప ఆమె స్నేహితుడగు రామయ్యవద్ద ఖమ్మంమెట్టువద్ద నున్నదని చెప్పి తానామెను పిలుచుకొని వచ్చెదనని సెక్యూరిటీకూడ నిచ్చి పోయినవాడు మరల రాలేదు. సీతయ్య తుల్జారాంతో చెప్పగా తుల్జారాం దాగుకొనియెను

పోలీసువారిద్దరిపైనను అనుమానపడి వెదుక సాగిరి. సీతయ్య అఫ్జల్ నిజామాబాదు వైపునకు పోయెనని తెలిసికొని పోలీసువారు వెదుకుచుపోగా నిజామాబాదులో బ్రాహ్మణ పూజారీ వేషము వేసుకొని పూజచేయుచుండెను. ఇనస్పెక్టరు సయ్యద్ అఫ్రఫాలీ అతనిని పట్టుకొనెను

తుల్జారాం హైదరాబాదులోనే ఒక స్థలమందు పట్టుబడెను ఇద్దరు హత్యచేసిన శవములను ఘోషాకట్టులోనున్న గృహమున పాతిపెట్టితిమని చెప్పగా పోలీసువారు త్రవ్వి వాటిని బయటకుతీసిరి

నిందితులు ఇంకను ఇతరులతో కలసి చాలమందిని హత్యచేసినట్లు తెలియుచున్నది [ఆంధ్రపత్రిక]

భోగము వాండ్రను చంపుట

కొందరు దుర్మార్గులు జట్టుగాచేరి భోగము వాండ్రను ఇతరదుర్వృత్తిగల స్త్రీలను ద్రవ్యాశపెట్టి యింటికిపిలిపించి చంపిభూస్థాపనచేసి వారిసొమ్ములు అపహరించినట్లున్నూ పోలీసువారికి తెలిసినందున ఆ జట్టులో కొందరిని పట్టుకొనిరి. కొన్నిశవములు నేలలోనుండి పెల్లగించి తీయబడినవి. ఇంకను చాలశోధన పోలీసువారు చేయుచున్నారు భయంకరమైన సంగతులు వెలువడనున్నవి ఆవివరములు ముందు ప్రకటింపబడును ఇప్పటికి కొన్ని తెలుపబడుచున్నవి —

రేడియో సంగీత కార్యక్రమము

హైదరాబాదు నగరమునందు సయ్యదు మహబూబలి అనువారు పరీక్షార్థము రేడియో కార్యాలయమును స్థాపించి మాసమునుండి జరుపుచున్నారు, ఇచ్చటనే యిదివరకు వాక్యాలు ... బంగ్లమహమ్మదీయుడు ఉపన్యాసము లిచ్చిరి. ఇప్పుడిచ్చట ప్రతిదినము కార్యక్రమము నిర్ణయించబడుచున్నది. దీనిలో శంకరరావు, ... ఇతరులును పాల్గొనుచున్నారు, పాశ్చాత్యగానము, హిందూ దేశగానము ... గానములన్ను చెర్పబడు...

నగరాభివృద్ధి (ఆరాయిషెబల్దా) కిక్రొత్త స్కీము

ఈవిషయమున క్రొత్తస్కీము ఏర్పాటగుచున్నది కనుక దీనిగూర్చి ఆలోచించుటకు ఇటీవల కమిటీసభ్యులు సమావేశమైరి

మన ఉస్మానియా ప్రొఫెసరుగారికి విద్యాలయాహ్వానము

విఖ్యాత పారసీక కవియగు ఫిర్దౌసీ యొక్క ౧౦౦౦ సం॥ వార్షికోత్సవము పర్షియా రాజుగారి వలన జరుపబడుచున్నది దానికొరకు అనేక దేశములలోని విద్వాంసులాహ్వానింపబడుచున్నారు అట్టివారిలో మన ఉస్మానియా విశ్వవిద్యాలయముయొక్క ప్రొఫెసరగు డాక్టరు నిజాముద్దీన్ గారు పారసీక రాజుగారి అతిథిగా ఆహ్వానింపబడి యున్నారు.

రాకపోకలు

నవాబ్ అలీనవాజ్‌జంగు

ఈనవాబుసాహెబ్ కాశ్మీర దేశమునకు వెళ్లియుండిరి ... ౧౫ అమర్దాదు నాడు తిరిగివచ్చిరి

శ్రీరాజా ధనరాజగీర్జి

శ్రీవారు ౧౮ అమర్దాదునాడు ఉదయము పూనానుండి యిచ్చటికివచ్చి మైసూరు వెళ్లుచున్నారు.

నవాబ్ సాలార్ జంగ్ బహద్దరు

నవాబ్ సాహెబుగారు ౧౮ అమర్దాదునాడు ఔరంగాబాదు మండలమునుండి తిరిగివచ్చిరి

సికింద్రాబాదు బిచ్చగాండ్రు హైదరాబాదుకు చేరుట

భిక్షావృత్తి నిరసనముకై నిర్బంధములు ఏర్పడినందున సికింద్రాబాదు బిచ్చగాండ్రు జట్లుగా బయలుదేరి నగరము వచ్చుచున్నారు

మార్కెటింగు అధ్యక్షుడు ...

ముఖ్య ప్రభువుగారి ఆజ్ఞానుసారం ఈయుద్యోగము ఖాయము చేయబడినది

క్రొత్త దినపత్రిక ప్రకటనకై ఆలోచన

ఉస్మానియా పట్టభద్రుల సంఘమువారు క్రొత్త దినపత్రిక ప్రకటించు విషయమును ఆలోచన చేయుచున్నారు

తృతీయాంధ్రమహాసభకు అనుమతిలభించినది

(నిజామాబాదు)

తృతీయాంధ్రమహాసభ సమావేశపరచుటకు ప్రభుత్వమువారి యంగీకారము లభించినది వివరములు ముందు వెలువడగలవు.

కొత్వాలిబల్దావారు ఇనాములిచ్చుట

౧౮ ఖుర్దాదునాడు సుల్తాను పురము అను వీధిలో యిండ్లుకాలిపోయిన సందర్భమున ౫ గురు మనుష్యులు చనిపోయియుండిరి అట్టివారిలో ఒక కొత్వాలి జమాదారు కొత్వాలికూడ నుండెను ఈ అగ్నిని చల్లార్చుటయందును మిగిలినవారి ప్రాణములు కాపాడుటయందును చాల త్యాగముతోను సాహసముతోను పనిచేసి జవానులు ... మరియు ... ఇబ్రాహింఅలీ అను ఫైర్‌బ్రిగేడు ... బహుమానము లియ్యబడెను బావిలోనుండి రెండుశవములను తీయుటలో సహాయపడిన గులాం ... కు ... బహుమతి దొరకినది

ఈ సందర్భములందు కర్తవ్యమును చక్కగా నిర్వహించినవాని రాజావెంకట రామారెడ్డి బహదూరు కొత్వాలుగారు ప్రశంసించి ప్రోత్సాహపరచిరి

స్త్రీలమతబోధకసభ

ఘాంసీమియాబజారులో సయ్యదు ఖుదాబక్షుసాహెబ్ గుత్తేదారుగారి యింటిలో ఖమరున్నీసాబేగంసాహెబ్ ప్రతిదినము మహమ్మదీయ మతబోధ చేయుచున్నారు,

నిచ్చెనమీదినుండి పడిచచ్చుట

ఒకదు నగరమున హబీబలీషాహగులంబుకు నిచ్చెనవేసి పావురములను పట్టుకొనబోగా కాలుజారి నేలకూలెను పోలీసు విచారణలో మరణము, ఆకస్మికము అని తేలెను. శవము బంధువుల కప్పగించిరి

జంతుహింసా నివారకసంఘము

ఈసంఘము పక్షమున గత్యారప్రసాదుగారు (సంఘపు ఇన్స్పెక్టరు) ౫ నుండి ౧౭ అమర్దాదువరకు ౧౭ మొకద్దమాలు పట్టుకొని అదాలతులో చాలాను చేసిరి. వీనిలో కొన్ని మొకద్దమాలు బండ్లమీద అతివిస్తారముగా బరువుపెట్టి లాగినందున బండివాండ్లిద్దరికి ఒక్కొక్కనికి రెండు రెండు రూపాయలు జరిమానా విధింపబడినది తక్కిన మూడు మొకద్దమాలు యింకను పోలీసు విచారణలో నున్నవి

గాయపడియున్న జంతువులు బండ్లను కట్టుటవలన ... ౫ గురునిందితులు చాలాను చేయబడిరి న్యాయస్థానమున ఒక్కొక్క నేరస్థునకు ... ఒక నేరస్థునకు ... జరిమానా వేసిరి

అఫ్జలుగంజిరోడ్డు

ఈరోడ్డుపైన రాకపోకలు విశేషముగా జరుగుచున్నందున ఈరోడ్డుపైనున్న వైద్యశాలలోని రోగులకు చాలకష్టము అగుచున్నదనియు, బండ్లు, మోటార్లు, మున్నగువాని గొందరగోళధ్వనిచేత రోగులకు మరింత బాధ ఏర్పడినదనియు పలువురు కోరుచు వచ్చినందున ఈరోడ్డుపై రాకపోకలు లేకుండ అరికట్టవలయునాయను సమస్యను పురపాలక సంఘమువారు ఆలోచించుచున్నారు

కలహకారణమైన ఇల్లు

నాంపల్లిపేటలోని ఒకియింటి రాజాబహద్దరు కొత్వాలుగారు, మౌల్వీ మహమ్మదలీసాహెబ్ నాజము ఫౌజ్దారి ఆరాయిషెబల్దా నాజము మున్నగువారు కలిసిపోయి పరిశీలించిరి ఈ యిల్లు జాలీహనుమంతుని దేవాలయమునందున్నది తుదకది ఏమనగా యీయిల్లు మొకద్దమాసంగతి కట్టినది హిందువులు దీనిలో ఇటీవల ప్రవేశించి దేవతావిగ్రహమును ప్రతిష్ఠాపించి భజనలు సాగించినారని హిందువులు చెప్పుచున్నారనగా ... ఇది ... ఇది ...

విద్యార్థి వేతనములు (స్కాలర్షిప్పులు)

అల్లాడి సయ్యదు మహమ్మదు సాహెబ్ ... (మక్కామసీదు ...) గారి యుద్దేశము ... విద్యార్థివేతనములు అనుగ్రహించి...

ఒడలెరుగని మోటారు డ్రైవరు

మహానిర్లక్ష్యముతో ఇద్దరినలను బాధపెట్టి పారిపోయిన మోటారు డ్రైవరు పట్టుబడినాడు దాయితాలూకా కోర్టులో విచారణ జరుగుచున్నది

గోలకొండ పత్రిక

ప్రభావనామ సంవత్సరము

గురువారము

మన స్వదేశీ ఉద్యమము

హి. ఘ. వ. నిజాం ప్రభువరేణ్యుడు తమ దేవిడీలో గోలకొండ సబ్బులనే ఉపయోగించుచున్నామని చెప్పి నెలలు, సంవత్సరములు గడచుచున్నవి. అప్పుడీ ఉత్సాహముతో ప్రారంభమైన "బై - హైదరాబాదు లీగు" (హైదరాబాదు వస్తువులనే కొనవలెనని ప్రచారము చేయుటకై పుట్టినసంఘము) ఇప్పుడు ఎక్కడ నున్నది కూడ ప్రజలదృష్టికి వచ్చుటలేదు. గత దీపావళికి ముందు సంవత్సరపు దీపావళిలో నగరములో శ్లేగుండగా సదరు లీగు సభ్యులు కొందరు తాము ప్రత్యేకముగా సాధ్యమైనంతవరకు కొన్ని కొన్ని యిండ్లకుపోయి విదేశీవస్తువులను కొనకుండ ప్రబోధము చేసెదమని చెప్పి అక్షేపేసిరి. అంతటితో లీగుకుచేరిన వ్యక్తులుగూడ మరల ఆకార్యము పైదృష్టినరల్చుటమానినట్లున్నది లీగు పనిచేయుచున్నచో — కొద్దికొద్దిగానైనను ఆవిషయము తెలియును కదా. ఈవిధముగా పనిచేసినచో ఏరాష్ట్రమందుగాని స్వదేశీ అభిమానము ఎంత కాలమునకు ప్రజా సామాన్యమందు వ్యాపించగలదు? దయామయులగు ప్రభువుగారు ప్రోత్సాహమిచ్చి మార్గము చూపుచున్నను ఈవిధముగా ప్రజలు మాంద్యము చూపుచున్నపుడు ప్రభుత్వము వారి ప్రోత్సాహము లేకపోగా మీదుమిక్కిలి వారివలన ఆటంకము కలుగుచో — ఒక విధముగా చూచిన, ఆసందర్భములో ప్రభుత్వమువారిని అనవలసిన పని యేమియు నుండదు.

ప్లేగువలన తమ ఉద్యమప్రచారమును ఆపవలసివచ్చినది అనువారు ప్లేగు తగ్గగానే ప్రచారమునకు పూనుకొనియుండుట యుక్తము. అయితే యిపుడు ఆప్లేగుపోయినది మరల ప్లేగు తగ్గినది. స్ఫోటకము విజృంభించియుండి తగ్గుచున్నది. ఈవిధముగా కాలపరివర్తనమేగాని క్రియాశూన్యముగానున్నది.

కథియవాడ ద్వీపకల్పములో అనేకములైన చిన్నచిన్న సంస్థానములుగలవు. ఈ సంస్థానములలో శాసనోల్లంఘనోద్యమ కాలమున స్వదేశీ ఉద్యమము నిద్రలోపడెను. దానినిపుడు మరల కళకళలాడునట్లు చేయుటకై అచ్చటి యువకులు పూనుకొనినారు. వారు తయారుచేసి అమలుపరుచగోరునట్టి క్రొత్తవిధానమువల్ల మంచిలాభము కలుగగలదు. ఈ విధానము స్థలాంతరమున సూచింపబడియున్నది. మన రాష్ట్రమందు అటువంటి మార్గములో ప్రయత్నములు చేయబడుచో త్వరలో యిచట అనేక పరిశ్రమలకు ఉద్యమములకు వృత్తులేర్పడగలవు. మన జిల్లాలలో అనేకస్థలములందు యిప్పటికిని కొన్ని కళలు స్వస్థానమును నిలుపుకొనియున్నవి. వీటికి తగుప్రోత్సాహమున్నచో అవిచక్కగా వృద్ధిగాంచగలవు. స్వదేశీయాభిమానము రాష్ట్రీయ ప్రజలలో ఎక్కువగా వ్యాపించిననేగాని రాష్ట్రీయులు తయారుచేయు వస్తువులకు మంచినమ్మకమైన మార్కెట్లు ఏర్పడజాలదు. తీవ్రమైన ఉత్సాహముతోను పట్టుదలతోను నిరంతర కృషి సల్పిననేగాని ప్రజలలో తమ రాష్ట్రపు వస్తువులు అను అభిమానము వ్యాపించదు. దానికిదితగిన సమయము. ఎట్లు అనగా మూల్కీయుద్యమము యిపుడు క్రొత్త ఉడుకులోనున్నది. ఇదియొకవిధముగా "రాష్ట్రీయ" భావమును రంగమునకు దెచ్చినది. మన రాష్ట్రీయ నాయకులు ఈ అవకాశమును పోగొట్టుకొనక రాష్ట్రముయొక్క ఆర్థిక సౌష్ఠవాభివృద్ధికి తగిన స్వదేశీప్రచార విధానమును తీర్మానించుకొని త్వరలో కార్య రంగమున దిగెదరుగాక!

భిక్షుకులకు పరిమానాలు

సికింద్రాబాదులో ౧౭ అమర్దాదునాడు ఉదయమున వెనుకటివారుకాక మరి ౧౩ మంది బిచ్చగాండ్రను పట్టుకొనిరి. వీరిలో కొందరు ముసలమ్మలు. పురుషులలో ఒకడు క్రైస్తవుడు మరియొకడు ఆఫ్రికాదేశస్థుడు. వీరందరిని బజారులలో పట్టుకొని ౧౦గం॥ వేళ జేమ్సుస్ట్రీటు పోలీసుఠాణాకు తీసికొనివచ్చిరి. వారిలో అశక్తులగువారిని బన్సీలాలుపేటలోని నిరాశ్రయుల ఆశ్రమమున చేర్చిరి. మిగిలినవారిని అదాలతులో చాలాను చెసెదరు. ౧౧ అమర్దాదునాడు కూడ ౧౧ బిచ్చగాండ్లను పైఆశ్రమములో చేర్చిరి. వారిలో ఒకడగు అజీజలీఖాన్ రాత్రివేళ ఆశ్రమపుగోడదుమికి పారిపోయెను. చాలాజబ్బుగానుండిన ఒక స్త్రీని వైద్యశాలలో ప్రవేశపెట్టిరి. మిగిలిన ౫గురు మొగవాళ్లు ఆశ్రమములోనున్నారు. ఆశక్తులగువారిని మంచి పరిశుభ్రమైన గదులలో నుంచిరి. వీరు సుఖముగానుండి పూర్వపుకథలను చెప్పుకొనుచుండిరి. ఆశ్రమపు మందిరము ఇంకను కట్టబడుచున్నది. ఇప్పుడు దీనిచేలో చేర్చబడినవారు ౨౧ మంది. వీరిలో ఇద్దరు కుష్ఠరోగులు. వీరిని ప్రతిగురువారమునాడు డిచ్‌పల్లికి తీసికొనిపోవుచుందురు. అదాలతులో ౧౧ అమర్దాదునాడు చాలానుచేయబడినవారి విచారణజరిగి ఒక్కొక్కరికి రు౩ల జుర్మానా అయినది. జుర్మానాచెల్లింపనివారు వారముదినములు ఖైదులోనుండవలెను.

విద్యార్థుల సంఖ్యా నిర్ణయము

ఉస్మానియా కాలేజీలలో ఇంటరుమీడియేటు క్లాసులో ప్రవేశింపదగిన సంఖ్యను ప్రభుత్వమువారు నిర్ణయించియుండిరి. ఇట్టినిర్ణయ ముండగూడదని విజ్ఞప్తి చేయుటకు ఉస్మానియా పట్టభద్రుల (గ్రాడ్యుయేట్ల) సంఘమువారు పొలిటికలు (రాజకీయ) శాఖా మంత్రిగారిని విశ్వవిద్యాలయ శిష్టసభవారిని దర్శించి మాట్లాడిరి. ఫలితమింకను తెలియలేదు.

టప్పాఖానాకు క్రొత్తయిల్లు

నగరములోపల పత్తర్‌ఘట్టీవీధిలోని టప్పాఖానాకు రెండంతస్తుల పెద్దబంగళా కట్టించుచున్నారు. ఎనుబదివేల రూపాయలు వ్యయమట! ఏడాదియగునట! టప్పాఖానాకొరకు ఈకరువుకాలములో ఇంతపెద్దయిల్లు అవసరము ప్రభుత్వమువారికి తెలియవలెను! కిరాయియింటితో పని సులభముగా జరుపవచ్చును. కాని ప్రభుత్వమువారి ఆజ్ఞ!

జనన మరణములు

౯ అమర్దాదునాడు నగరములో జననములు ౧౮ మరణములు ౨౨. వీరిలో జ్వరమువలన మింగబడినవారు ౧౦.

మిష్టరు బీన్

మాల్గుజారీలో స్పెషలు అధికారిగానుండిన వీరికి బ్రిటిషు ఇండియాలో రెవెన్యూ కమిషనరు (మనదేశపు సూబేదారి) ఉద్యోగము దొరకినదనియు త్వరలో వెళ్లనున్నారనియు మనఅధికారులు వీరికి వీడ్కోలు విందొసగనున్నారనియు తెలియుచున్నది.

గ్రామ పునర్నిర్మాణము

౧౯౩౮ జూను ౨౧వ తేది గురువారము సాయంత్రము మూన్‌స్ట్రీటులో రెడ్డిహాస్టలునందు మిస్టర్. సత్యనారాయణగారు, గ్రామ పునర్నిర్మాణమునుగూర్చి యాక్షిస్కోపు ప్రదర్శనములతో ఉపన్యసించెదరు. ఉపన్యాసకులు మద్రాసురాష్ట్రీయ సహకారసంఘ కార్యదర్శి, మరియు గోదావరి జిల్లాలోని అలమూరు గ్రామ పునర్నిర్మాణ కేంద్రమునకు సూపరింటెండెంటు. ప్రజలందరు రావచ్చును.

నగర జనన మరణములు

౨౭వ తేది ౧౩౪౩ ఫసలీ మొదలుకొని ౭ అమర్దాదు ౧౩౪౩ ఫ తో అంతమగువారములో హైదరాబాదు మునిసిపాలిటీకి లోబడిన ప్రదేశములో మొత్తము ౧౪౮ మంది మరణించిరి. ౧౦౫ మంది పుట్టిరి. ౨౯ మంది తెరియాకల్లను, ౧౯ మంది స్ఫోటకమువల్లను ౩గురు క్షయ రోగములవల్లను ౧౯ మంది స్ఫోటకమువల్లను, ౩గురు ఆత్మహత్యలవల్లను, ఒకరు విషమువల్లను, ౮౭మంది ఇతరరోగాలవల్లను మరణించిరి. జనించినవారిలో ౫౪ మంది పురుషులు, ౫౨మంది స్త్రీలు.

నిజాం రాష్ట్రములో జొన్నపంట

౧౩౪౭—౪౮వ ఫ॥ ౪వ నివేదిక

[౧౯౩౦–౩౧తో అంత్యమగు ౫ సంవత్సరముల సరాసరి లెక్కప్రకారము ఇండియా మొత్తములో జొన్నపైరు చేయబడు భూవిస్తీర్ణములో మనరాష్ట్రమందు ఆ పంట చేయబడు భూవిస్తీర్ణము ౧౦వేల ఎకరములలో ౨౪౧౦ ఎకరముల లెక్కన యున్నది]

ఈనివేదిక కడపటిది. ఈనివేదికప్రకారము జొన్నపంట వేయబడిన విస్తీర్ణము ౯౩౪౪౮౯ ఎకరములు. గతసంవత్సరము జొన్నపంట నాల్గవ నివేదిక ప్రకారము ౯౩౫౬౭౧ ఎకరములుండెను. అనగా ఈసారి ౧౦వేలకు ౫౫౯ వంతున తగ్గినదని అర్థము. అయితే ఈసారి మూడవనివేదికతో పోల్చిచూచినచో ౬౧౫౩౯౦ ఎకరములు. అనగా ౧౦ వేలకు ౩౪౯ ఎకరాలవంతున—ఎక్కువ. ఈహెచ్చుదలకు కారణము రబ్బీఫలితములు ఎక్కువ వచ్చివేయుటయే.

ఈసారి ఫలితముయొక్క అంచనా ౧౧౬౧౩౩౦ టన్నులు. గతసంవత్సర నాల్గవ జొన్నవివేదిక కంటె ౧౧౪౦౩౩ టన్నులు—అనగా ౧౦వేలటన్నులకు ౯౧౪ టన్నులవంతున తక్కువ. ఈసంవత్సరము మూడవ నివేదికలో కంటె ౧౫౭౯౭౪ టన్నులు ..అనగా ౧౦వేలకు ౧౫౧౫ టన్నులు ఎక్కువ.

భూమివిస్తీర్ణ విషయమునను ఫలితము విషయమునను గత సంవత్సరముకంటె తగ్గుటకు కారణములు వర్షాది కాల పరిస్థితుల అననుకూలముగా నుండుట.

అవిసె, ఆవాలపంటలు

౧౩౪౭—౪౩ ఫ॥ ౩ వ నివేదిక

[౧౯౩౧–౧౯౩౭ తో అంతమగు అయిదేండ్ల సరాసరిన మొత్తము యిండియాలో అవిసె, ఆవాలపంటలు వేయబడిన భూవిస్తీర్ణములలో నిజాంరాష్ట్రమందు ఆ పంటలు వేయబడిన భూవిస్తీర్ణములు వరుసగా వేయింటికి ౧౦౧ ఎకరములు ౭ ఎకరములు లెక్కనయున్నది.]

ఈ నివేదిక కాలములో నిజాంరాష్ట్రములో పైపంటలు వేయబడిన భూవిస్తీర్ణములు, ఫలితములు ముందు సంవత్సరపు మూడవ నివేదికతో పోల్చి క్రింది పట్టికలో చూపబడుచున్నవి. వేయింటికి ఎంత హెచ్చు అనునదిగూడ చూపబడినది

పైరు	ఎకరాలు: ఈసంవత్సరం	ఎకరాలు: గతసంవత్సరం	ఎకరాలు: పదివేలకు ఎంత హెచ్చు	ఫలితము టన్నులు: ఈసంవత్సరం	ఫలితము టన్నులు: గతసంవత్సరం	ఫలితము టన్నులు: పదివేలకు ఎంత హెచ్చు
అవిసె	266881	296272	3630	25799	18211	4167
ఆవాలు	11810	10220	1556	425	344	2355
మొత్తము	278691	279492	3549	26224	18555	4133

నిజామురాష్ట్ర గ్రామ సమస్యలు

సురవరము ప్రతాపరెడ్డి

బ్రిటిషిండియాలో వెదిక్కాలాదివను గ్రామ పునర్నిర్మాణమునుగురించిన చర్చలుజరుగుచున్నవి సుమారు ౧౫ సంవత్సరములనుండి యీపనుస్వ ప్రాముఖ్యమై పోవుచున్నది. ప్రెసెంటుగారు మొదలీ సమస్యావిషయమున చాల ప్రచారము చేసిరి తర్వాత నానా రాజకీయశాఖలవారు దీనినందికొనిరి తత్ఫలితముగా నచ్చుటయిప్పుడు మునిసిపాలిటీలకు చాల అధికారము లిచ్చియున్నారు. గ్రామ విద్యారోగ్యశాఖలు లోకల్ బోర్డులవశము చేయబడినవి గ్రామపంచాయితీ సభలేర్పాటైనవి తద్మూలమున ౧౦౦—౨౦౦ రూపాయీలలోపలి వివాదములు పరిష్కారమగుచున్నవి ఇంకను దినదినము మార్పులు కావింపబడుచున్నవి

మనరాష్ట్రములో ప్రభుత్వమువారికిగాని ప్రజా నాయకులకుగాని (వారుండినచో) గ్రామ సమస్యలపై దృష్టిపోవుట లేదు కొన్ని సంవత్సరములనుండి హైదరాబాదు నగరములోని యభివృద్ధుల చూచుచున్నాము. ప్రతిసంవత్సరము నగరములో కొన్నికొన్ని భాగములు గుర్తుపట్టరాని విధముగా మారిపోవుచున్నవి చిన్నచిన్నవీధులు పెద్దవగుచున్నవి ఇరుప్రక్కలనుండు ఇండ్లు పడగొట్టబడుచున్నవి ఇండ్ల యజమానులకు వేనవేలిచ్చుచున్నారు సిమెంటురోడ్లు టార్ రోడ్లు సిద్ధముచేయబడుచున్నవి సర్కారుపక్షముగా పాడుపడుచున్న చాదరిఘాటు ప్రాంతములో లక్షలులక్షలుగా వ్యయము చేసి రాతికట్టడములు కట్టుచున్నారు భయంకరమైన మూసీ ద్వారా నదియున్నది సిమెంటుయిండ్లు వేలకొలది తయారైనవి అయా ప్రాంతములలో బాలురకు ఆడుకొనుటకు మైదానములు ప్రత్యేకించి విలువగల ఆటసామానులు స్థాపింపబడినవి ఇవన్నియు హైదరాబాదు నగరవాసులిచ్చు పన్నులచేతనే అయినవా లేక గ్రామవాసుల ద్రవ్యముకూడ దీనిలో చేరినదాయని యాలోచించుటలేదు. నగర మునిసిపాలిటీ ఆదాయమీ కోట్లవిలువచేయు మరమ్మతులకు సరిపోదు కావున గ్రామవాసులిచ్చుపన్నులు తాగుబోతులిచ్చుకొను కట్నములు వ్యాపారస్థులిచ్చు కరోడ్‌గిరి సైకముకూడ యిందుకొంత చేరవలసినదే

అయితే ఒక్క హైదరాబాదు నగరము నందనవనమైన చాలునా? ౧౮౩ లక్షల నిజాముసర్కారు ప్రజలు సుఖులైనట్లేనా? కాదుకాదు! గ్రామములలోనికిపోయి చూచిననో యేని పశువులు (అంతకన్న మేలుపదము దొరకలేదు) పడుకష్టములు విచారించువారెవరు ఏగ్రామములో రోడ్లున్నవి? ఏగ్రామములో వైద్యాలయమున్నది. ఏగ్రామములో తరబీయతుపొందిన మంత్రసానియున్నది ఏగ్రామములో నిర్మలమైన నీరుదొరకును ఏగ్రామములో నిర్మలమైన గాలికలదు! ఏగ్రామము వీధులలో పారిశుద్ధ్యమున్నది ఏగ్రామములో మురికినీటి కాలువలున్నవి? ఎన్నిగ్రామముల కొకటి స్కూలున్నది.

వర్షకాలములో ప్రతి గ్రామముచుట్టును మురికిపారి బాటలు మోకాళ్ళలోతు బురదతోగూడి బండ్లకుపోవుటకు వీలులేకయుండును కొన్ని గ్రామములలో మామూలి బండ్లబాటలుకూడలేవు రాళ్లు రప్పలు గుండ్లు, కంపలు, తీగలు మొదలగు నవన్నియు తమ (హక్కు ఆసాయము) హక్కులస్థాపించుకొని బాటలలో నిలిచియున్నవి అనేకమారులు బండ్లు క్రిందపోర్లి పాట్లుపడును లేదా బండ్లలో ప్రయాణముచేయువారికి వాతమునొప్పి లేనివారికుండిన అవన్నియు పోవునట్టి చికిత్సజరుగును కీళ్లన్నియు వదలుపడును. మంచిక్రసతు కటునగరములో కదుపులోని చల్లదలనుండ పిమెంటు రోడ్లపై మోటారులలో జారిపోవు కుబేరపుత్రుల నిట్టిబాటలలో తడకబండ్లలో త్రిప్పిన యప్పుడుగదా వారికి పల్లెటూరివారి గతులు కొంతకొంతయైన మనసుపట్టును

ప్రతిగ్రామములో కొన్ని వీధులుండును కాని వానిని వీధులనుటతప్పు. సందులనుట అసందులలో ఎనుటిమదుటి యింటిపశ్చాత్తులు వరకాలములో నెత్తులమీద పూర్ణాభిషేకము చేయుచుండును. [illegible] ప్రతియింటిముంది [illegible]

[illegible]

ములలో పెద్దటపు మురికికాలువలులేవు ఇండ్లలోని మురికి నీళ్లవీధులలో విరాఘాటముగా పారుచుండును. కంపెక్కి యుండును తీవికితోడుగా నిండ్లముందే పిల్లలను మలమూత్రములచేయ కూర్చుండబెట్టుచుందురు భుజించిన ఎంగిలివిస్తరులు పారవేయుదురు ఇవన్నియు మేళవించి దుర్వాసనము వ్యాపించియుండు. వీనికితోడు పెంటలు గ్రామములోనే పెంటలుండును. ఇండ్లప్రక్కన ఇండ్లముందు ఊరుచుట్టు ఊరిముందు ఏవేళ చూచిన అడిగలో పెంటలు చీకటి పడినవెంటనే గ్రామజను లందరును (మునిసిపల్ దీపములులేనందున) ఊరియిండ్లేమల మూత్రవిసర్జనము చేయుదురు

ఇక గ్రామములోని త్రాగుడునీరును విచారింతము ఎండకాలము వచ్చినదనగనే గ్రామములోని ముప్పాతికజనులు నారిపుండ్లచేతను గజ్జి తామర మున్నగు చర్మరోగముల చేత బాధపడుదురు (ఇది తామరతైలమువారి పూర్వపుణ్య విశేషముగా సంభవించినదన్నమాటయో!) వర్షకాలములో చలిజ్వరములు హెచ్చు, మరియు కలరా మాష్హూచికము టైఫాయిడ్ మున్నగు అంటుజాడ్యములును సంభవించును కారణమేమన కొన్నిగ్రామములలో ఊరబావి యొకటేయుండును (అవియులేని గ్రామములు రాయచూరు జిల్లాలో కలవు) ఆ బావులనిక సకలోపయోగములకు పనికివచ్చునట్టివి బట్టలుతుక, స్నానముచేయ, త్రాగ, అంట్లుదోమ, శుద్ధినములు పెట్టుకొన మోటకొట్ట ఇట్లు నానావిధోపయోగములకు పనికివచ్చును ఇట్టినీరు త్రాగిన యెంతఆరోగ్యమో యూహింపుడు దిగుడు బావులైనట్టిచో కొంత మేలేకాని చుట్టుమండు పెంట దొడ్లలోని మురికినీరు కొంత వానిలోచేరి క్షారగుణము కలిగించును

కాని నీటివిషయమై అంతకన్న హెచ్చుగా కష్టపడువారు హరిజనసోదరులు ఒకేబావియుండు గ్రామములో పై జాతులవారు ముట్టబెట్టుకొని హరిజనులకు [illegible] దానపూర్వకముగా, తమకు బుద్ధిపుట్టినప్పుడిన్నిపోసి కావలసి మీరము పోయినంత ఘనతవచ్చినదని తలతురు కొందరు వరకమునకు పోదుమేమోయనియు భయపడుదురు]

నగరవాసులకు ఆహార విహారములకేమియు కొదువలేదు రెండుడబ్బులే ధబ్బునైన సంపాదించినవారికి సౌఖ్యము కాని గ్రామములలో మార్కెట్టులా? కూరగాయలా? పండ్లుఫలములా? ఏమి దొరకును అంబలిమాత్రమే అచ్చట సమృద్ధి అదియు కొందరకు దొరకక అంబలిద్వేషణం వదే" అని ప్రార్థించుచుందురు.

ఇక విహారములమాట యెత్తకుడు ఏగ్రామములో (తుదకజిల్లాలో) బాగైనా యున్నది? ఏగ్రామములో బాలురు ఆడుకొనుటకు స్థలమున్నది? ఏగ్రామములో స్త్రీలుపురుషులు (అవకాశముండినకదా) విహరించుటకు మైదానముగాని ఉపవనముగాని కలదు!

గ్రామములలో రోగములు హెచ్చు, చావులు హెచ్చు! కారణమేమన వైద్యసహాయముసున్న వైష్ణవి భైరవి అర్ధనారీశ్వరమువంటి కొన్ని గోలీలు ఒకచిన్న డబ్బీలో పెట్టుకొని నాలుగునాలుగు చుట్లు దుద్దిరోగులనోటపోయు ఆయుర్వేదవైద్యులు గలరు అనేకులకు చికిత్సాపద్ధతి తెలియకయే వైద్యము చేయుచున్నారు. రోగి బాగయ్యెనా తమ నాస్తి లాఘవమేయందురు చచ్చెనా వానికర్మ కెవరేమిచేయగలరు ప్రమాణము తీరినది ఆయుస్సు ఇచ్చుటకు మావలన సాధ్యమాయని యందురు కావుననే "వైద్యరాజ నమస్తుభ్యం యమరాజ సహోదర" అని చెప్పినారు. డాక్టరు తాలూకా తాలూకాలో ఉండును వారిని పిలుచుకొనివచ్చుటకు పేదలకు శక్యమా? పిలిచిన వత్తురా? వచ్చిన వారిచ్చునందు ఖర్చులు భరించుకొందురా? అంటుజాడ్యములు వచ్చిన గొర్ల మందలవలె కోళ్లసంపులవలె జనులు రాలిపోవుచుందురు బాలుర మరణసంఖ్య అపారము ప్రతిగ్రామమునకొక మంత్రసాని యున్నది నిజమే! కాని ఆ మంత్రసాని యెన్నడో యుగాది పండుగనాడు స్నానముచేసినట్టిది దాని గోర్లలోని మురికిని తూకము చేసిన అర్ధతులమైనను యుండదా? చీర పదేళ్లనుండి మసిగను అగ్నిలో త్వరగా కాలదు! అంతగట్టిది. దానికొకటే విద్యవచ్చును పండేము రాకపోయెనా చెయిమార్చి లాగుట, తల్లి చావని బ్రతుకని దానిచర్యతో నామెకు ప్రసక్తి ఇట్లు ఎందరిబాలెంతల జీవనములు వ్యర్థమైపోయెనో యెవరెరుగుదురు?

నగరములలో సర్కారువారు పబ్లిక్ సౌఖ్యార్థము పబ్లిక్ మూత్రవిసర్జన స్థానములు ఏర్పాటుచేసినారు గ్రామములలో వాని యవసరము కనబడలేదు ఏలన గ్రామము మంతయు వారందరకే పబ్లిక్ గాని కంకొనివ్వ "ని చేయుచున్నారు ఇంకేమి కొదువ రోగములకు!

నగరములో టపాసౌకర్యములకు పెట్టెలపై పెట్టెల కూరలరెండు రోజులకొకమారులు పోస్టు జాబులువారిని సద్యోన్నాయే కేవలము టెలిఫోనులతో ౧౦ మైళ్ల యిండ్ల నుండు జనులు మాట్లాడుకొనుచున్నారు తంతీసౌకర్యములు వచ్చు లోకల్ రైళ్లున్నవి అర్థగింపబడక లోకమే!

గ్రామములన్నియు ఇవన్నియు "నవేలుచ్చుమల" గ్రామవాసులకు జాబువచ్చిన వారమునకొకమారు పక్షమునకొకమారు, మాసమునకొకమారు వచ్చును ఏవోకొన్ని గ్రామములలో మాత్రము ఇంతకన్న హెచ్చు అనుకూలములుగూడ కలవురెండి లేదనబాలకు దూరదేశములో నెవరైన బంధువు చచ్చిన తంతిద్వారా తెలుపుటకు వీలులేదు జాబుద్వారా తెలిపిన నిదానముగా వచ్చినవాని మాసికమైన తర్వాత (సాంవత్సరికమైన తర్వాతగాదు) సంగతి తెలియును అంతవరకు బంధువు లేడ్వనందవేయుట యొకరీతి నుపకారమే సుమండీ!

గ్రామవాసులకు విద్యాసౌకర్యముల తక్కువ ౧౯౩౦ సంవత్సరపు జనాభాల లెక్కలు దీని కనుకూలించినది [అయినను చదివినవారందరేమి చెలిగించినారు] నగరవాసులకును గ్రామవాసులకును నీకారణముచేతనే చాలభేదము కలదు నగరములో పెరిగిన ఆవు, కుక్క, మేక, కుక్కవంటి జంతువులుగూడ పల్లెటూరివానికన్న మేలైనవే! ఎట్లందురా? మోటారు లెన్నైన పోని నగరమందలి రోడ్లపైనమేము కున్నలుము ఇంగు జంతువులు నవాబులవలె రాజులవలె నెమ్మదిగా తొందరపడకుండ గొంతు ప్పుక గాంభీర్యముగా పోవుచుండును. కాని నగర మెన్నడు చూడని పల్లెటూరువాని కొకని చౌరస్తాపైన వదలిచూడుడు వాడు దిక్కుతెంగము వేసికొని నాలుగుదిక్కుల చెవులు గింగురుమన ధ్వనించు మోటర్లకేమి, సైకిళ్ళ, బగ్గీల ఘంటికా నినాదములకేమి పోలీసు సిపాయీల భోభోభో కారములకేమి దిక్కుతోచక మొట్టమొదను నాటకమాడి యెకాలో చేయుచూ నిలుగడుకొని ఆశ్చర్యమునా ఆప్పుడు చూచి యెంతపెద్దలంగా ఆబ్బా మాప్రాణి కొరబడ్డా అంత వేయంతలు పెద్దగున్నది అని నోరు తెరచికొని చూచి తాను బ్రతికిపోయిన తన గ్రామవాసులకు వర్ణించి చెప్పును

నగరవాసుల వినోదార్థమై సినిమాలు, నాటకములు, సర్కసులు, ఉపన్యాసములు, లాంతరు లెక్చర్లు, పందెములు, మున్నగునవెన్నియో కలవు పల్లెటూరికవన్ని యెక్కడివి? వారికి తోలుబొమ్మలాటలే సినిమాలు గ్రామటాకీలు మొట్టమొదట టాకీల కనిపెట్టినది పల్లెటూరివారే! దొమ్మరాటలే సర్కసులు బయలునాటకాలు [భాగవత యక్షగానములే] దావాలు పటేలు పట్వారీల బెదిరింపులే యుపన్యాసములు [అవి రాత్రిజరిగిన మ్యాజిక్ లాంతర్ లెక్చర్లుగా మారును] ఇట్టికష్టము లింకెన్నియో గ్రామవాసులకు కలవు అయితే వీనికష్టముల నివార్పించుటకైన నుపాయములు కలవా? ఉన్నదో లేదో ముందుపన్యాసములో నాలోచింతము

మరల భూకంపములు

జూను ౧౭వ తేదిన ౫ గంటలును రెండుగంటల కు మధ్య బెంగాలు రాష్ట్రములో మిడ్నాపురు, వటకో నా గౌహతి అను ప్రదేశములలో సామాన్యమైన భూకంపము కలిగెను. జనవరి ౧౫ వ తేదినాటి భూకంపమునుండి యింకను తప్పించుకొనజాలకున్న బీహారురాష్ట్రములో ముజఫర్పూరులో జూను ౧౫వ తేది సాయంకాలము పెద్ద భూకంపము కలిగెను. ధర్బంగా, దినాజ్పూరులలో జూను ౧౭వ తేది మధ్యాహ్నము రెండుగంటలతర్వాత భూకంపము కలిగెను. బీహారు రాష్ట్రములో భూకంపము వల్ల బాధపడిన ప్రదేశములలో వర్షములు కురియుచున్నవి, నదులు పొంగుచున్నవి. ప్రవాహములవలన ఉపద్రవము కలుగునని భయముగలదు. అందువలన ప్రభుత్వమువారు నావలను సిద్ధముగా నుంచియున్నారు. పడవలకుగాను మూడులక్షల ఎనిమిదివేల రూపాయలు రూపాయలు అందుకుగాను ఖర్చు చేయబడినవి. ప్రవాహము వచ్చుచో ఏయేచోట్ల సహాయము అవసరమో సులువుగా కనుగొనుటకుగాను ఒకవిమానమునుకూడ తెప్పించి సిద్ధముగా నుంచినారు. ఈవిమానము వరదపడిన ప్రాంతములపై తిరిగి ఎక్కడ సహాయము వెంటనే అవసరమో కనుగొనును.

మాలవ్యా ఆనీగార్లు రాజీనామాను వాపసు తీసికొనుట

పండిత మాలవ్యాగారును, ఆనీగారును తమ రాజీనామాలను వాపసు తీసికొనినారు. జూను ౧౫ వ తేదిరాత్రి౧౧ గంటలవరకు ఏపరిష్కారముగాని కుదురక యుండెను. మాలవ్యా ఆనీగార్లు సాంఘిక సమస్యా పరిష్కారమునకు సంబంధించిన తీర్మానమునుగూర్చి కొన్ని యాక్షేపణలను తెలిపి యుండిరి. ఆయాక్షేపణలను గూర్చి మరలవిచారణ చేయబడునని పార్లమెంటరీ బోర్డునుండి మాలవ్యా ఆనీగార్ల మిత్రులు చెప్పి వారిని రాజీనామా యియవలదని కోరుటచే వారు రాజీనామాను వాపసు తీసికొనిరట. పార్లమెంటరీ బోర్డునుండి యిద్దరును రాజీనామాను వాపసు తీసికొనిరి. ఈవిషయములను వారు పత్రికలకు తెలియజేసిరి.

ఈవిధముగా కాంగ్రెసులో చీలిక ఏర్పడు నేమోయను భయము పోవుటవలన కాంగ్రెసు నాయకులందరును సంతోషము చెందుచున్నారు. అందరునుగాంధిమహాత్మునీ మాలవ్యాగారిని మెచ్చుచున్నారు. కాంగ్రెసు నాయకులు పండిత మాలవ్యాగారిని ఆనీగారిని వర్కింగు కమిటీయొక్క తీర్మానము సరియైనదని నమ్మించుటకు యెంతో ప్రయత్నించిరి. గాంధి మహాత్ముడు ఒకగంటసేపులో హృదయము కరగునట్లు విన్నవించెను. మాలవ్యాగారు లోపలభావముల పొంగును ఆపుకోలేక కన్నీళ్లుకార్చి ఒకవేళ కాంగ్రెసులో విభేదము కలుగజేయవలెనను యుద్దేశ్యము గలవారెవరైనను యున్నచో అందు నేను కట్టకడపటివాడను, అని చెప్పిరట. తర్వాత మాలవ్యా ఆనీగారల ఆక్షేపణలపై చర్చ జరిగెను. తుదకు మహాత్ముడు వారిచే రాజీనామాలను వాపసు దీసికొన జేయగలిగెనట. ఈ సమాచారము తెలిసినవెంటనే నాయకులందరికిని సంతోషము గల్గి జయజయధ్వనులు ఆలింగనములు పూర్తియయినపిమ్మట అందరును వారివారిచోట్లకు బోయిరి.

„మాంత్రికుడైన గాంధిమహాత్ముడు మరియొకసారి జయించినాడు" అని సరోజినిదేవి అభిప్రాయము నిచ్చినది.

„కాంగ్రెసుపట్ల పండిత మాలవ్యాగారి విశ్వాసము మరియొకసారి కాంగ్రెసువరిలో ఏలికలు రాకుండ కాపాడినది" అని సి. రాజగోపాలాచారి చెప్పెను.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు

జూను ౧౮వ తేది కాంగ్రెసు పార్లమెంటరీబోర్డుయొక్క సెలెక్షను కమిటీసభ జరిగెను. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌గారు అధ్యక్షులుగా నెన్నుకొనబడిరి. కమిటీ రెండుతీర్మానముల నామోదించెను. రాష్ట్రీయ కాంగ్రెసు కమిటీ కాంగ్రెసు సాధ్యమైనచోట్లనెల్ల యసెంబ్లీ [illegible] రాష్ట్రీయుల కు కాంగ్రెసువాదులు పేర్లను సూచింపవలసినదని [illegible] జనరలు కౌన్సిలు [illegible] యసెంబ్లీ బోర్డుతో [illegible] కాంగ్రెసు [illegible] కమిటీలు [illegible] కాంగ్రెసు నాయకులతో ఆలోచించి పేర్లను సూచించవలెను. ఏదైనను జూను ౧౮వ తేదీలోగా జనరలు కౌన్సిలుకు పంపవలెనని.

పార్లమెంటరీ బోర్డుయొక్క సెలెక్షను కమిటీ మరల జూన ౧౯వ తేది ఉదయము పండిత మాలవ్యాగారి అధ్యక్షతను కూడెను.

హైదరాబాదు
బజారుధరలు.

[కొజారపులక్ష్మీనరసయ్య ఉస్మాన్‌గంజ]
21—6—1934

		పల్లా 1 కి	రు	అ
గోధుమలు —బెలాల్య		మొ	12	4
బియ్యము —దొడ్డువి		మొ	10	4
,, నాసకరాంలు కొత్తవి		మొ	12	8
డిటో పాతవి			13	8
,, క్రిచిసాంబారులు కొత్తవి			12	8
డిటో పాతవి			15	0
,, రామసాగరాలు	కొత్తవి	మొ	12	0
		వరకు	0	0
డిటో		మొ	12	8
		వరకు	0	0
కందులు	పెద్దవి		10	8
	చిన్నవి		10	0
కందిపప్పు	పెద్ద	మొ	14	8
		వరకు	0	0
	చిన్నవి	మొ	13	8
		వరకు	0	0
పచ్చపెసలు			9	0
పెసలపప్పు			13	8
		వరకు	14	0
నల్లపెసలు			6	8
మినుములు			8	0
		వరకు	8	4
మినపపప్పు			13	8
		వరకు	14	0
ఉలవలు			5	0
		వరకు	0	0
జొన్నలు			9	4
			0	0
శిరిసెంగలు			12	0
వుప్పు			12	0
తవుడు			3	4
పత్తిగింజలు			6	4
అలచందలు			9	4
అనుములు			8	8
బటానీలు			8	8
బెల్లము		మొ	19	0
		వరకు	0	0
ఎఱ్ఱచక్కెర		మొ	0	0
		వరకు	20	0
వేరుసెనగగింజలు			9	0
పసుపు			14	0
మిరపకాయలు		మొ	50	0
		వరకు	60	0
చింతపండు		మొ	7	0
		వరకు	8	0
మంచినూనె మంచివి 16 సేర్లకు			1	12
అల్లం 12 సేర్లకు			1	8
వేరుసెనగనూనె			2	2
నెయ్యి		మొ	0	0
		వరకు	48	0
తెల్లగడ్డలు		మొ	1	12
		వరకు	0	0
ఎఱ్ఱగడ్డలు	పల్లా1కి	మొ	4	8
		వరకు	0	0
మద్రాసు చక్కెర	దొడ్డది		13	7
సెనగలు		మొ	10	14
సెనగపప్పు		మొ	14	0

కడపటివార్తలు

పార్లమెంటరీ బోర్డులో చీలిక భయము

మాలవ్యా, అనీగారలు చీలి పోవుయత్నము

పండిత మాలవ్యాగారికిని, అనీగారికిని కాంగ్రేసు పార్లమెంటరీబోర్డువారు సాంఘిక సమస్యా పరిష్కారమునుగూర్చి ఆమోదించిన తీర్మానము యిష్టముకానందున వారిరువురును సదరు బోర్డు నుండి చీలి పోయినట్లు కనబడుచున్నది. వారు రాజీనామాల నిచ్చిరట. ఆ రాజీనామాలను ఆలోచించుటకై పార్లమెంటరీబోర్డు జూను ౧౮ వ తేది సమావేశమయ్యెను లేనిచో ముగిసిన సమావేశము మరలజరుగుటకు కారణము లేదు. అనీగారు ౧౮ వ తేదినాటి కాంగ్రేసు వర్కింగు కమిటీ సమావేశమునకుగూడ హాజరు కాలేదట.

౧౭ వ తేదినాటికి ఏమియులేక ఈ ౧౨ గంటలలో కాంగ్రేసు రాజకీయములో ఇంతటి ఈమార్పు కలుగుటనుచూచి కాంగ్రేసు నాయకులు చాలావిచారముతో నున్నారు. వెంటనే మాలవ్యా, అనీగారల రాజీనామాలు మహాత్మునికి తెలియజేయబడెను. మహాత్ముడు అపుడు మౌనవ్రతము దాల్చియున్నను వెంటనేయిరువురు నాయకులపేరట రెండు లేఖలను వ్రాసి అక్టింగు కాంగ్రేసు అధ్యక్షులగు జమ్నలాల్ బజాజ్‌గారి ద్వారా పంపిరట. బజాజుగారును, మౌలానా అబ్దుల్‌కలాం అజదుగారును, డాక్టర్ రాయ్‌గారును చాలా సేపు మాలవ్యాగారితో సంభాషించిరట ఉదయము ౮ గంటలపుడు గాంధిగారు మౌనవ్రతముచాలించిరి అపుడు మాలవ్యాగారును అనీగారును వారితోమాట్లాడుచుండిరి.

"బోర్డువారును, వర్కింగుకమిటీయు సాంఘిక సమస్యనుగూర్చి గావించినతీర్మానము సరియైనదని నేను మీకునమ్మకము కలిగించుటకు ముందే పార్లమెంటరీబోర్డుకు రాజీనామానిచ్చుటకు మీరు సాహసింపజాలరు."

ఇదియట గాంధిగారు అనీగారికి వ్రాసిన జబులోని సారాంశము. అయితే మాలవ్యాగారుగాని, అనీగారుగాని గాంధిగారితో మాట్లాడకపూర్వమే రాజీనామావిషయమై యేమియు చెప్పజాలమని పత్రికా ప్రతినిధులకుచెప్పిరి. ఇది జూను ౧౮ వ తేదివరకు మాట.

పార్లమెంటరీ బోర్డుసభ్యులు ఎవరెవరి తావులకు వారు అప్పుడేవెళ్ళిపోవుచున్నారు.

బొంబాయిసమ్మెను శాంతింపజేయు యత్నములు

జూను ౧౪ వ తేది మహాత్ముడు బొంబాయికివచ్చి మణిభవనములో విడిసినతర్వాత బొంబాయి రాష్ట్రీయ కాంగ్రేసు కమిటీయొక్క శాశ్విక కార్యదర్శియగు పురుషోత్తమదాస్ త్రికరదాస్‌గారు మహాత్మునిదర్శించి బొంబాయిలో సమ్మె కట్టియున్న పనివాండ్రు సమ్మె మానునట్లు చేయుటకు యత్నించవలసినదని కోరిరట. పనివాండ్రు తన మధ్యవర్తిత్వమునకు ఒప్పుకొనుచో తానుమిల్లు యజమానులను ఒప్పించెదనని మహాత్ముడు చెప్పినట్లున్నది. అయితే పురుషోత్తముదాసుగారు సమ్మె నాయకులకును, మిల్లుయజమానులకును [illegible] విషయములో రాజీకి ఒప్పుకొందురాయని ప్రత్యేకముగ జాబులు వ్రాసియుండ సమ్మెనాయకులు తాముఅన్నుతిగుల మని జవాబిచ్చిరిగాని మిల్లుయజమానులు ఆ ప్రయత్నములవల్ల ప్రయోజన మేమియులేదని జవాబిచ్చిరట

సమ్మెనాయకులు మణిభవనములో మహాత్మునికి తమసమ్మెయొక్క పుట్టుపూర్వోత్తరములన్నింటిని తెలుపుకొనగా మహాత్ముడు దానిని పరిష్కరించుటకు తనకు సాధ్యమైనంతవరకు ప్రయత్నించెదనని చెప్పెను.

సోషలిజముపై మహాత్ముని అభిప్రాయము

కాంగ్రేసులో సోషలిస్టు పక్షముతేచుట వాకిష్టమే. అయితే యిపుడు కరపత్రములపై అచ్చొత్తింపబడినటువంటి వాని ప్రోగ్రాము (కార్య విధానము) నాకిష్టమగునని నేను చెప్పజాలను. ఆ విధానము ఇండియాలోని పరిస్థితులను మరచినట్లు కనబడుచున్నది అందులో అనేకములగు విషయములను ప్రేరేపించిన మూలాభిప్రాయము నాకిష్టముకాదు. సంఘములో కొంతమందికిని తక్కిన జనసామాన్యమునకును, ధనవంతులకును పనివాండకును తప్పించరాని విరోధముగలదని వాటివలనకనబడుచున్నది ఆవిరోధమువల్ల వారు పరస్పరశత్రుమములవలె ఈపని జేయజాలరనియు వాటివలన తెలుపబడుచున్నది నాకెంతోకాలమునుండి గలగిన అనుభవము ఈ అభిప్రాయమునకు విరుద్ధముగాఉన్నది ముఖ్యముగా అవసరమైనదేమనగా ఆమహక్కులేవియో వాటినేవిధముగా వశ్యముచేసికొనవలెనో తెలిసికొనవలెను. ఒకడుచేయవలసినవిధిలేనిది హక్కు అనునది లేదు కాబట్టి ఆవిధియేదో చూపించక ఆవిధిని నిర్వర్తించవలసిన అవసరమును చూపించక సోషలిస్టుల సందేశము సంపూర్ణము కాదని నాఅభిప్రాయము. అని మహాత్ముడు బొంబాయిలో ఒకకాంగ్రేసు సోషలిస్టుకు వ్రాసెను.

సమ్మెదారులు పనిలోచేరుట

సమ్మెకట్టినవారిలో చాలామంది వేద్యపుపనులకై బొంబాయివదలి తమతమ గ్రామములకు పోయినారు మిగిలిన కొలదిమందిలో పలువురు (౧౫౦౦) మిల్లి పనులలో చేరుచున్నారు ఎంతకాలము వారు కూడులేక ఆకలికి దాళగలరు! బొంబాయిలో మార్వాడీరిలీఫ్‌కమిటీయని ఒక సంఘము యేర్పడి నారిమన్‌గారి నాయకత్వమున ఆకలిచే బాధపడుచున్న సమ్మెదారులకు సహాయము చేయుచున్నది అయినను అమాత్రము చాలుటలేదు ఆకలిపనిలో చేరనివారిని యజమానులు అలక్ష్యముగా చూచుచు బాధించుచున్నారట కొందరినిమరల పనులలో చేర్చుకొనుటయేలేదట గతశనివారము నాడు అనేకమిల్లులు తెరువబడెను సోమవారము నాటికి ౫౪ మిల్లులు తెరువబడెననియు, అందులో ౩౫మిల్లులలో పనివాండ్రు అవసరమైనంతపనిచేయుచున్నారనియు, మొత్తము ౭౦౨౭౪ మంది పనులు చేయుచున్నారనియు మిల్లుయజమానులు ప్రకటించుచున్నారు

ఇదియిట్లుండ సమ్మెకట్టినవారిలో భిన్నాభిప్రాయములును, చీలికలును అంతకంతకు ఎక్కువగుచున్నవి బొంబాయిసమ్మె కమిటీనుండి గిర్నికంగారు యూనియను చీలి ప్రత్యేకముగా సమ్మెకట్టినవారికి ప్రోత్సాహముచేయుచున్నది

సమ్మెదారులు కొన్ని మిల్లులవద్ద పికెటింగు చేయుచున్నారు పోలీసువారును ఉపద్రవము సంభవించుచో లాఠీల ప్రయోగముచే అందరినితరుముటకు సిద్ధముగా నుంటున్నారు

మేజస్ట్రేటుల కోర్టులలో సమ్మె నాయకులపై పెట్టబడినకేసులు ఎక్కువ ప్రాముఖ్యము వహించియున్నవి రాజద్రోహపు నేరము, పోలీసువారిపై లగుగబడవలెనని ప్రేరేపించినను నేరము ఈవిధముగా సమ్మె నాయకులపై నేరములు మోపబడియున్నవి.

వరిపంట హెచ్చించరాదు

ఇండియా ప్రభుత్వమువారు సమావేశపరచిన పంటల విస్తీర్ణనిర్ణయసభ [illegible] సిమ్లాలో [illegible] సబ్‌కమిటీగా సమావేశమయ్యెను సర్ ఫజలి హుసేనుగారు అధ్యక్షతవహించిరి వివిధరాష్ట్రములనుండి [illegible] నిధులుగా వ్యవసాయశాఖా డైరెక్టరు మున్నగు అధికారులువచ్చిరి

మహాసభవారు విశేషముగా చర్చించినసమస్య బియ్యము పండించి విస్తీర్ణమును ఇండియాలో ఎక్కువ [illegible] తగ్గించవలయునా అనునది [illegible] మొత్తముమీద తేలిన అభిప్రాయ మేమనగా ఇండియాలో వరిపంట [illegible] పెంచిపబడుటలేదు అనునది. [illegible] ఇండియాలో [illegible] బియ్యము [illegible] మార్కెట్టు [illegible] వరిపంటలేదు [illegible] తానే పండించుకొనుచున్నది పంజాబును [illegible] బొంబాయిలో కావలసినంత పండుటలేదు [illegible] రాష్ట్రములకు [illegible] బియ్యము [illegible] వరిపంటలో సగము ఇండియాలో [illegible] పండుచున్నది ఈచెప్పినతెగలలో ఏదో ఒక దానిలో తక్కిన రాష్ట్రములును చేరుచున్నవి

చాలాసేపు చర్చజరిగినపిమ్మట సర్ ఫజలిహుసేనుగారు ఒక తీర్మానమును ప్రతిపాదించగా నది ఆమోదింపబడెను వరిపంట వేయబడు విస్తీర్ణమును హెచ్చించదలచు ఏరాష్ట్రముగాని ప్రస్తుత ప్రపంచపరిస్థితులను మనసులో నుంచుకొనవలెనని తీర్మానములో నున్నది ఇంకను ప్రస్తుతప్రపంచ పరిస్థితులనుగా యిండియా పూర్వమువలె బియ్యమును యితరదేశములకు గూడఎగుమతిచేయుచుండెను, యిపుడు ఇతరదేశములేబియ్యమును విశేషముగాపండించి ఎగుమతి చేయుచున్నవి [illegible]

బియ్యము యొక్క దిగుమతిపై పన్ను తీసివేయవలెనని మద్రాసు ప్రతినిధి సూచించెను కాని ఆవిషయమై ఎట్టితీర్మానము గాని [illegible]

ఇండియా దేశములో ఒక రాష్ట్రమునుండి ఒకరాష్ట్రమునకు బియ్యము రవాణా [illegible] రైల్వే [illegible] చేయరాదని తీర్మానింపబడెను

రైల్వే బోర్డువారు వ్యవసాయశాఖాధికారులతోను [illegible] ఆలోచించి కొన్ని ధాన్యములను ఒక రాష్ట్రమునుండి మరియొక రాష్ట్రమునకు పంపువిషయములో ప్రత్యేకమైనరేట్లను యిచ్చుటకు అంగీకరించినందున సంతోషము తెలియజేయబడెను.

విదేశములనుండి యిండియాకు పంపబడు [illegible] మునకు ఒకటికి రూ ౧-౮-౦ ల వంతునను, [illegible] ౧ [illegible] రూ ౦-౧౫-౦ ల వంతునను దిగుమతిసుంకము వసూలుచేయవలసినదని ఇంపీరియల్ అగ్రికల్చరల్ కౌన్సిలుయొక్క సబ్‌కమిటీవారు గావించిన శిఫారసు ఇండియా ప్రభుత్వపు వాణిజ్య శాఖాధికారియగు సర్ జోసఫ్ భోర్ గారిచే పడగొట్టబడెను ఆవిధముగ దిగుమతిసుంకము [illegible] వసూలుచేసినచో యితర దేశములుకూడ యిండియా వస్తువులపై సుంకము [illegible] దిగుమతిపన్నులు వేయుదురు అని వారు లేవనెత్తిన [illegible] కారణము [illegible] తెచ్చిపెట్టిరి

గోధుమపంట విషయములో రాష్ట్రప్రభుత్వము [illegible] లక్షల ఎకరములకన్న ఎక్కువభూమిలో గోధుమపంట వేయరాదని సూచించిరిగాని ఆతీర్మానము ఆమోదించబడలేదు, సబ్‌కమిటీవారు గోధుమలపంట విషయములో నిర్ణయము చేయుటకొక సబ్‌కమిటీ నేర్పరచిరి

గోగునార పంటవిషయములో బంగాళా ప్రభుత్వమువారు ఏర్పరచిన విచారణ సంఘముయొక్క నివేదికకొరకు ఎదురుచూచుటకు సబ్‌కమిటీవారు తీర్మానించిరి. సబ్‌కమిటీవారి మరికొన్ని తీర్మానములను దిగ్మాత్రముగా పేర్కొనెదము [illegible] తగ్గించవలసిన అవసరములేదు ఇండియానుండిపంపబడు నూనెగింజలమీదవేయు సుంకము లకంటే విదేశములనుండి పంపబడు నూనెగింజలపై ఎక్కువ సుంకములను విధించవలయునని ఇంగ్లాండు ప్రభుత్వమును కోరవలెనట ఆవిసెగింజలపంటను వృద్ధిచేయవలెను [illegible] విషయములో వాస్తవమైనలెక్కలు తెలియనందువలన సరియైన నిర్ణయము చేయబడజాలదు సిగరెట్లకుపనికివచ్చు తెల్లపొగాకు [illegible] ఎక్కువగనుక యిండియాలో [illegible] హెచ్చించుటకు అవకాశములేదు పశువుల నాడివల్ల అభివృద్ధి [illegible] ఇతరదేశములనుండి ఈ దేశమునకు [illegible] దిగుమతి [illegible] విధించవలెను

మొత్తము పై పంటలన్నియు మహాసభలో [illegible] తేలిన ముఖ్యాంశము లేవనగా — (౧) [illegible] ఎకరములలో అవిపెంచులవే యేమో లాభముగల్గునని రాష్ట్రములవారికి సలహాలనిచ్చుట (౨) వరిగోధుమ పంటలను హెచ్చించుచో వాటిధర మరియుతగ్గునని రాష్ట్రములవారికి హెచ్చరికచేయుట (౩) ప్రతికేవలము, గోధుమలను [illegible] నకేంద్రసంస్థ నేర్పరచుట (౪) రాష్ట్రములు ఎక్కువ [illegible] పండించి [illegible] ఈ సూచనలనుగూర్చి యిండియా ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు

కలకత్తా కార్పొరేషను సభ్యులు ప్రమాణవచ్చునట

కలకత్తా కార్పొరేషను అధ్యక్షుని ఎన్నికకై యుపక్రమింపబడిన ప్రయత్నములు అధ్యక్షుని నిర్ణయించుకొనలేనివారు ఏరీతిగా కార్పొరేషనును నిర్వహించగలరు? కాబట్టి ప్రభుత్వమువారు కార్పొరేషనును రద్దుచేయవలసినదని కొందరు సాహెబులు సూచించినారు రాష్ట్రీయేతరులను కొందరు ఇట్టి సూచనలను చేసియుండిరి ప్రభుత్వమువారే కార్పొరేషను సభను మరియొకసారి సమావేశపరచవలసినదను సూచనను బెంగాలు ప్రభుత్వమువారు జూన్ ౭వ తేదినాటి యొక కమ్యూనికెలో జనాభిప్రాయము అసభను ఛైర్మను ఎవరుండవలయునో కార్పొరేషను సభ్యులను నిర్ణయించుకొనవలెనపుడు మరల ప్రభుత్వమువారు కార్పొరేషను సభను సమావేశపరచుటవలన ప్రయోజనము లేదని చెప్పిరి ఇందుకు కార్పొరేషను సభ్యులు ప్రత్యేకముగా ఒక సమావేశములో చెయిర్మనును ఏర్పరచుకొని తరువాత మేయరు, డిప్యూటీ మేయరు ఎన్నికలను దిగవలయునని బెంగాలు ప్రభుత్వమువారు సూచించిరి

జూను ౧౧వ తేదిని కలకత్తా కార్పొరేషనులో సేనుగుప్త గారికి చెందిన సంబంధించిన సభ్యులను మహమ్మదీయ సభ్యులను కలిసి సమావేశమై రాబోవు మేయరు ఎన్నికల సభలో ఛెయిర్మను గానుండుటకు ఖాను బహదూరు అబ్దుల్ మొమిన్, సంతోష్ కుమార బోసు, ప్రొఫెసర్ సతీశచంద్ర బోసు — అను సిమిత్తములో ఒకరిని ఉప్పుకొనుచో మాత్రమే సమ్మతించవలెనని వట్లు తీర్మానించిరి అంతేగాక ప్రభుత్వ నియమిత సభ్యులు ప్రమాణము చేసికొనవలెనని ఓటుచేయరాదు అనుషరతుగూడ ఏర్పరచబడెను. బలసిరంజన సర్కారుగారు, ఏ. కే. ఫజల్ హక్ గారును మేయరుగా నుండదగువారు యను విషయము కార్పొరేషను పన్ను చెల్లించువారలు వారివారి పాఠశాలలో సభ జేసినిర్ణయించవలెనని ఎక్కువమంది ఎవరిని మేయరుగానుండ నొప్పుకొందురో వారినే కాంగ్రెసు కౌన్సిలర్లను అంగీకరింతురని కూడ తీర్మానింపబడెను కాబట్టి కార్పొరేషనులో వివిధ పక్షములు ఇందుకై ప్రయత్నించవలసినట్లు సూచింపబడెను

కలకత్తా కార్పొరేషనులో వివిధ పక్షములకు జెందిన సభ్యులు కార్పొరేషనుయొక్క ప్రధాన యెగ్జిక్యూటివు ఆఫీసరును కోరుచున్నారుగదా — మేయరు, డిప్యూటీ మేయర్ల ఎన్నికలకై సభ ఏర్పరుపవలసినది. చెయిర్మను ఎన్నిక విషయమై వాదోపవాదములుండవు కార్యక్రమము చట్టసమ్మతముగా జరుపబడును

బెంగాలు ప్రభుత్వమువారు కలకత్తా కార్పొరేషను సభను సమావేశపరచుటకు క్రిందిషరతులను విధించినారు

(౧) సంతోషకుమార బోసుగారుగాని ఖాన్ బహదూరు అబ్దుల్ మొమిన్ గారుగాని అందరి సమ్మతిలో చెయిర్మనుగా నిలువబడవలెను (౨) తర్వాత ప్రభుత్వ నియోజిత సభ్యులు ప్రమాణము చేసికొనవలెను (౩) తర్వాత అందరు కార్పొరేషను సభ్యులు ప్రభుత్వ నియోజితులు గూడ కలిసి మేయరు, డిప్యూటీ మేయరుల ఎన్నికకు అధ్యక్షుని ఎన్నికొనవలెను.

(౪) ప్రభుత్వ నియోజిత సభ్యులతో కలిసి అందరు కార్పొరేషను సభ్యులను మేయరు డిప్యూటీ మేయర్లను ఎన్నుకొనవలెను

—

గాంధి మహాత్ముడు

గాంధిమహాత్ముడు జూను ౧౮వ తేది వార్ధానుండి నల్వాడియను ఒక హరిజనవాటికకు నడచి వెళ్లెను గాంధిగారు వార్ధానుండి బొంబాయికి పోవునపుడు మార్గమధ్యమున ప్రతి స్టేషనులోను జొరుగా నల్ల జెండాలు చూపుచున్న ఆనేకులు జనులు గుంపులుచేరి జయజయధ్వనులు చేసిరి మహాత్ముడు విక్టోరియా టర్మినస్ స్టేషను చేరగానే జయజయధ్వనులు ఆకాశమంతయు పూరించెను వాలంటీర్లు ఏవిధముగ ప్రమాదములు జరుగకుండ కాపాడుచుండిరి ఆరెస్టులోకి మహాత్ముని మణికట్టు కనపడ పోయెను.

—

కాంగ్రెసువారి అనుమానములు

ప్రొ [illegible] పబ్లిక్ సేఫ్టీ [illegible] ఒకడు [illegible] [illegible] కొన్ని పత్రములను జాబులను [illegible] తీసికొనిపోయినట్టు చౌరంగీలో యొక్కడో నిరోధక చట్టము కాంగ్రెసు ప్రచారకుడు [illegible] జైలులో నుంచబడి వచ్చిన తర్వాత సంభవించిన పని [illegible] మొదటివారములో "బెంగాలు విప్లవాందోళన సత్యనిరోధకశాసనము" ప్రకారము ఆరెస్టుచేయబడెను ఈశాసనము రద్దుచేసియున్నందున దాని ప్రకారము తనను ఆరెస్టుచేయవీలులేదని ఆయన వాదించెను. కాని మేజిస్ట్రేటు అమాటవిని ఆయన రూ ౫౦౦లు జమానతు నిచ్చినగాని వదలిపెట్టననుచున్నాడు ౧౬వ తేదీకి విచారణ నిలుపుచేసినాడు

జూను ౧౫వ తేదినాడు బొంబాయిలో అపరాహణములో స్త్రీలసభ జరిగెను మహాత్ముడు స్త్రీలు హిందూసంఘమునుండి అస్పృశ్యతను రూపుమాపుటకై తమ శక్తికొలది యత్నించవలెనని చెప్పెను హరిజననిధికి ధనముకోరుచు స్త్రీలుమాత్రమే అస్పృశ్యతను పోగొట్టగలరని చెప్పెను

జూను ౧౭వ నాడు గాంధిమహాత్ముడు సరోజిని దేవితో కలిసి బొంబాయిలో హరిజనవాటికల నన్నింటిని దర్శించెను అక్కడ హరిజనులతో వారేపనిచేయుచున్నది ఎట్లు కాలము గడుపుచున్నది, ఎంత ఆర్జించుచున్నది, అడిగెరి. హరిజనులలో ఒకడు మహాత్మునికి ఒక ఉంగరమును, మరియొకరు చెప్పులను యిచ్చిరి.

—

విప్లవాందోళనము

రాజషాహి జిల్లాకు సంబంధించిన రాజకీయ ప్రచారకుడొకడు ఆరెస్టుచేయబడినాడు విచారణ పూర్తియగువరకు జైలులో నుంచబడుచున్నాడు ఢక్కాకు చెందిన యొక బెంగాలీ యువకుడు జూను ౯వ తేది ఆరెస్టుచేయబడి జైలులో నుంచబడినాడు ఈసంవత్సరము మెట్రిక్యులేషను పరీక్షకు పోయియుండెను ఒక బెంగాలీయువకుడు త్రిపుర సంస్థానములో ఒక అధికారియొక్క కొడుకు తల్లి, చెల్లెండ్రతో కలిసి ఉదయపూరుకు పోవుచుండగా జూను ౯ నాడు అరెస్టుచేయబడి వెంటనే కొమిల్లాకు తీసికొనిపోబడెను త్రిపుర సంస్థానములోని అగర్తలలో జూను ౯వ తేదినాడు అనేక యిండ్లు సోదా చెయబడి, ఒక రివాల్వరు, ఒక పిస్తోలు, కొన్ని కాగితములు పుస్తకములు వశముచేసికొనబడుటయేగాక యిద్దరు యువకులు ఆరెస్టుచేయబడిరి. బెంగాలు గవర్నరుపై [illegible] యువకుని తండ్రియగు రాయ్ సాహెబు [illegible] సర్కారీ ఉద్యోగమునుండి తొలగింపబడెను. ఢక్కా యింటర్మీడియేటు కాలేజిలో విద్యార్థియగు ఒకడు జూను [illegible] నాడు ఆరెస్టుచేయబడెను. ఆలిపూరు మేజిస్ట్రేటుయొదుట షహీద్ ప్రసాదు విచారణ జరుగుచున్నది యితనియొద్ద విప్లవాందోళకులకు ఆలోచనాలయమట అనిలదాసు అను బెంగాలీ విప్లవకారుడు ఎంతకాలమునుండియో దొరకక తప్పించుకొనుచున్నాడు కాబట్టి బెంగాలీ ప్రభుత్వమువారు అతడు ఒక నెలలోగా వచ్చి ఢక్కా పోలీసు సూపరింటెండెంటుకు కనబడవలయునని యతడు లేనిచో పోలీసువారే పట్టుకొని ౩ ఏండ్లు జైలులో నుంచెదరనియు ప్రకటించినారు. కాలిదాసుఘోషు మరి ౯ గురు యువకులు రివాల్వరు మొదలగు ఆయుధసామగ్రిని విప్లవాందోళనకై యుంచుకొన్నందున కారణమున ప్రత్యేక మేజిస్ట్రేటువద్ద విచారణకు పెట్టిరి జూను ౧౧వ నాడు ఆ సేనలు బెంగాలీయువకులు కలకత్తా ప్రధాన రాజధాని మేజిస్ట్రేటువద్దకు తేబడిరి. ఉత్తర కలకత్తాలో మందుగుండువిసురు పలమాటలది జూను ౧౫ రాత్రి మదరాసులో పిల్లపాక్కములో నిద్రించుచుండగా యిద్దరు బెంగాలీలు పోలీసులచే ఆరెస్టుచేయబడిరి కలకత్తాలో జూను ౧౬నాడు ౩ యిద్దరు బెంగాలీ యువకులు ఆరెస్టుచేయబడిరి

ఢక్కా ప్రత్యేక మేజిస్ట్రేటు అనిలచంద్ర ముఖర్జీకి మూడేండ్ల కఠినశిక్షను విధించెను ఇతనికి పట్టుకొనబోయిన సబ్ యిన్స్పెక్టరునుండి యితడు రివాల్వరు లాగుకొనెను నోవాఖాలిజిల్లాలో ౨౦ ఏండ్ల బెంగాలీ యొకడు ఒకపల్లెలో ఆరెస్టుచేయబడి జమానతుపయి వదలబడెను.

సిలాచారులో పోలీసులు ఇకయిల్లు సోదాచేసిరిగాని ఏమియు నిషిద్ధమైనవి దొరకలేదు